ప్రజాశక్తి

ఆదివారం 23 జులై 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

వర్షంతో ఊరట

◆ విశాఖ అంతటా చల్లదనం ◆ 24న ఒడిశా - ఉత్తరాంధ్రకు ఆనుకుని అల్పపీడనం ◆ విస్తృతంగా వర్షాలకు అవకాశం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ ఎడతెరిపి లేకుండా విశాఖ అంతటా వర్షాలు కురిశాయి. నిన్న, మొన్నటి వరకూ ఎండ తీవ్రంగా ఉండడంతో వర్షాకాలంలోనూ భానుడి తాపం ఏమిటంటూ జనం విసుగు చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం వాన కురవడంతో ప్రజానీకం ఉల్లాసంగా సేద తీరారు. సాగర తీరం వెంబడి జనం వర్షం పడుతున్న వేళలో ఆహ్లాదకరంగా గడపడం కనిపించింది. విశాఖ అంతటా 5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గడచిన కొద్ది రోజుల కంటే అధికంగా వర్షం పడటంతో నగరం ఒక్కసారిగా తడిసిముద్దయింది. లోతట్టు ప్రాంతాల్లోకి సైతం నీరు ప్రవాహంలా వచ్చింది. గాజువాక ఇండస్ట్రియల్ ఏరియా అంతటా శనివారం

మిగతా 2లో..

జోరువానలోనే సాగుతున్న ప్రయాణాలు

అభివాదం చేస్తున్న రుద్రరాజు, సిహెచ్.నర్సింగరావు, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు

ఉక్కు పరిరక్షణకు పాదయాత్ర

వార్త మెయిన్‌లో..

అదానీ గంగవరం పోర్టు కార్మికుల

పోరాటానికి మద్దతు : అఖిలపక్షం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సమస్యలు పరిష్కరించాలంటూ అదానీ గంగవరం పోర్టు కార్మికులు చేస్తున్న పోరాటానికి విశాఖ జిల్లా బిజెపియేతర రాజకీయ పార్టీలు, అఖిలపక్ష కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసింది. శనివారం జగదాంబ దరి సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన

మిగతా 2లో..

సెమిస్టర్ 2 పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రభుత్వం అందించిన సెమిస్టర్ - 2 పాఠ్య పుస్తకాలను విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శనివారం శివాజీపాలెంలోని జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఒకటి నుంచి ఐదో తరగతి పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారి అకాడమిక్ స్టాండర్డ్స్‌ను పరీక్షించారు. వారి వర్క్ బుక్స్‌ను కూడా పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన టోఫెల్ టీచింగ్‌ను సమీక్షించారు. విద్యార్థులందరూ కలెక్టర్‌తో ఆనందంగా గడిపారు. ప్రశ్నలకు జవాబులిచ్చారు. విద్యార్థుల ప్రతిస్పందనకుగాను ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుపై కలెక్టర్ ఆరా

▶ వార్త 8లో..

క్రీడా స్థలాల ప్రయివేటుపరం ఆపండి : సిపిఎం

▶ వార్త 8లో..

పంచ గ్రామాల భూ సమస్యపై ధర్నా

▶ వార్త 3లో..

జనరల్ కోచ్ స్థానాల్లో జనతా ఖానా

ఎంవిపి.కాలనీ : ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపర చడానికి రైల్వే బోర్డు రైల్వే స్టేషన్లలో జనరల్ సీటింగ్ కోచ్‌ల దగ్గర ప్లాట్‌ఫారాల వద్ద జనతా ఖానా, తాగునీటి సదుపాయాన్ని ముందుకు తెచ్చింది. మొదటి దశలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, రాయగడ, కోరాపుట్ సహా వాల్తేర్ డివిజన్‌లోని వివిధ స్టేషన్లలో సాధారణ తరగతి ప్రయాణికుల కోసం ఈ ప్రత్యేక కౌంటర్లును ప్రారంభించారు. అందరికీ ఉత్తమ సేవలు అందించాలని డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ ఆదేశించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఉత్తరాంధ్రలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి, ఈ ప్రాంత రైతాంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరని ద్రోహం చేశారని టిడిపి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై కేవలం రూ.452 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. సమావేశంలో పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పార్టీ భీమిలి నియోజవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

పోలవరం ప్రాజెక్టును జగన్ చంపేశారు : నిమ్మల

ఇప్పటికే పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంపేశారని టిడిపి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. శనివారం విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎపికి జీవనాడని, ప్రాజెక్టుకు జగన్ శనిలా తయారయ్యారని మండిపడ్డారు. సమావేశంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పాల్గొన్నారు.

BHARAT CO-OPERATIVE HOUSE BUILDING SOCIETY LTD.

No. B 1878, Thadi, Visakhapatnam. # 8-6-42/16
Magadha Empire, Pedawaltair, Visakhapatnam-530017

GENERAL BODY MEETING

This is to inform that the general body meeting of the **BHARAT CO-OPERATIVE HOUSE BUILDING SOCIETY LTD** No.B 1878, will be held on **13-08-2023 (Sunday) by 10.00 A.M.** at Hotel Diamond's Pearl, Sankaramatham Road, Visakhapatnam. All the members are requested to attend the meeting without fail.

AGENDA : (1) Payment to the Plot Registered Members of The Society in Survey No. 137 of Thadi Village Parawada Mandal (2) Consideration of Payment to the plot Registered Members of the Society in Survey No. 138, Thadi Village, Parawada Mandal (3) Withdrawal of LAAS No. 376/2009 at Amaravathi AP High Court. (4) Audit reports for the years 2021-22 (5) Expenditure for the year 2022-23 (6) Any other items with the permission of the chair.

N.B : Registered Plot Owners in Servey No. 137 of Thadi Village are requested to Surrender Original Registered Documents for the Purpose of Payment.

Waltair Date : 20-07-2023 (LUNCH FOLLOWS)

P.RADHA KRISHNA MURTHY
Secretary
Cell : 9392759858

S.S.S.HARINATH BABU
President
Cell : 9848355376

మొదటి పేజీ తరువాయి..

అదానీ గంగవరం పోర్టు కార్మికుల పోరాటానికి మద్దతు

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.నజీర్, సిపిఐ ఎంఎల్ (న్యూడెమొక్రసీ) జిల్లా కార్యదర్శి వై.కొండయ్య, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ ఇ.చంద్రశేఖర్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపోరు జిల్లా నాయకులు కె.దేవా, లోక్‌సత్తా జిల్లా నాయకులు జి.సుధీర్ కుమార్, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి కె.శంకరరావు మాట్లాడారు. అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం కార్మికుల శ్రమను దోచుకుంటోందన్నారు. పోర్టు కోసం సర్వం త్యాగం చేసిన వారికి కనీస వేతనాలు అమలు చేయడం లేదన్నారు. 29 మంది కార్మిక నాయకులు, కార్మికులను విధుల నుంచి తప్పించడం చట్ట విరుద్ధమన్నారు. పోర్టు యాజమాన్యం గతేడాది రూ.2 వేల కోట్ల టర్నోవర్‌లో రూ.700 కోట్లు నికర లాభం ఆర్జించిందన్నారు అయినప్పటికీ కార్మికులను కష్టాల్లోకి నెట్టడం దారుణమన్నారు. గంగవరం, గంట్యాడ, గాజువాక, మల్కాపురం పరిసర ప్రాంతాల ప్రజలకు కాలుష్యాన్ని వెదజల్లి ఆరోగ్యాలను హరిస్తోందన్నారు. ఈ పోర్టు భూముల్లో నాడు 1100 ఎకరాలు స్టీల్‌ప్లాంట్‌కు చెందినవని గుర్తు చేశారు. అయినప్పటికీ బకాయిల పేరుతో స్టీల్‌ప్లాంట్ ముడిసరుకు ఓడలను పోర్టు యాజమాన్యం అడ్డుకోవడం కర్మాగారాన్ని కాజేయాలన్న కుట్రలో భాగమేనన్నారు. దీనికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అండదండలు ఉన్నాయన్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విశాఖలో ఉండి కార్మికుల సమస్యను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.36 వేలు ఇవ్వాలన్నారు. మొండిగా వ్యవహరించి ముందుకెళ్తే తగు మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం, హెచ్‌ఎంఎస్ జిల్లా కార్యదర్శి దొమ్మేటి అప్పారావు, వైఎస్ఆర్‌టియుసి నాయకులు బి.శశిభూషణరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె.మల్లయ్య, సిఐటియు అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు పి.వెంకటరెడ్డి, కృష్ణారావు, డివైఎఫ్ఐ నాయకులు యుఎస్‌ఎన్.రాజు పాల్గొన్నారు.

వర్షంతో ఊరట

కురిసిన వర్షంతో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి..

24న అల్పపీడనం

ఈ నెల 24న దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర ప్రదేశ్‌కు ఆనుకుని వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం శనివారం సాయంత్రం వెల్లడించింది. రాబోయే మూడు రోజుల వరకూ అడపాదడపా వర్షాలతో పాటు అక్కడక్కడా భారీ వర్షాలు కూడా ఉత్తరాంధ్రలో కురిసే అవకాశాలున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం అత్యధికంగా తిరుపతిలో 10 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా కళింగపట్నంలో 8, విశాఖలో 5, కర్నూలులో 5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు చాలా చోట్ల 30 డిగ్రీలు, అంతకంటే లోపే నమోదు కాగా జంగమేశ్వరపురంలో అత్యధికంగా 36 డిగ్రీలు, అత్యల్పంగా కళింగపట్నంలో 28 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

842వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవడం కోసం జరుగుతున్న ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఎంఇఎస్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టియుసి) ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.బాషీ అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు శనివారానికి 842వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎంఇఎస్ కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేయాలని బిజెపి ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. దీక్షల్లో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.బుచ్చిబాబు, పిటి.రెడ్డి, ఎస్.ఉమ, కె.ధీరజ్ రవిచంద్ర పాల్గొన్నారు.

బీచ్ రోడ్డులో ఉచితంగా ఇ - ఆటో సేవలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : పర్యావరణం, కాలుష్య నియంత్రణలో భాగంగా ఆర్కే బీచ్ రోడ్డులో ఇ-ఆటో సర్వీస్‌లను ప్రారంభించినట్టు జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జివిఎంసి పరిధిలో విశాఖపట్నం నుంచి చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పథంలో భాగంగా అర్బన్ క్లైమేట్ చేంజ్, రెజిలిన్స్ ట్రస్ట్ నిధుల ద్వారా ఆసియా అభివృద్ధి బ్యాంకు వారి ఆర్థిక సహాయంతో ఐదు ఆటోలు సమకూర్చామన్నారు. వీటిని కోస్టల్ బ్యాటరీ నుంచి సాగర్ నగర్ బీచ్ వరకు విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులు, పిల్లలు, బాలింతలకు ఉచితంగా రవాణా సౌకర్యం అందించేందుకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ సర్వీసులు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

విద్యారంగ సమస్యలపై నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఎఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సంఘం ఆధ్వర్యంలో శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విద్యార్థులతో నిరసన చేపట్టారు. మానవహారం నిర్వహించారు. విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్టు తెలిపారు.

ఆదివాసులూ మనుషులే..!

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

శిథిలావస్థలోనున్న సీందరి జంబో ఇంటిగడపలో 'మా నమ్మకం నువ్వే జగన్' అని వైఎస్ఆర్ కాంగ్రెస్ స్టిక్కర్ అంటించివుంది. వర్షానికి కారిపోతున్న ఇంట్లోవుంటున్న మీకు జగనన్న ఇళ్లు మంజూరైందా? అని అడిగితే రానేదు అని ఆమె సమాధానమిచ్చింది. అంత్యోదయ అన్నయోజన కార్డు వుందా ? అని అడిగితే ఇవ్వలేదు అని చెప్పింది. మీ ఊరు అధికారులుగానీ, ఎమ్మెల్యేలైనా వచ్చారా ? అంటే రానేదు అని తెలిపింది. కోటవురట్ల మండలం, గొట్టువాడ పంచాయతీ అణుకులో 52 కుటుంబాల ఆదివాసీల ఇళ్లన్నింటిలోనూ ఈ స్టిక్కర్ వుంది. స్టిక్కరున్న ఏ ఇళ్లూ వర్షానికి కారకుండాలేదు. వర్షపు గాలికి రొజ్జ ఇంట్లోకి రాకుండాపోదు. వీళ్ల ఇళ్లకు స్టిక్కర్ అంటించారుగానీ వీరిసాదకబాధలు వినడానికి మాత్రం ఎవరూరాలేదు. పోరాడితేగానీ సమస్యలు తీరవని గుర్తించిన ఆదివాసీలు నాన్ షెడ్యూల్ గిరిజన సంఘం నేతృత్వంలో అణుకుకు రోడ్ నిర్మించాలని, పాఠశాల ఏర్పాటు చేయాలని గొట్టువాడ రోడ్డు వద్ద ఈ నెల 7 నుంచి రిలే నిరాహార దీక్షలకు దిగారు. అణుకు నుంచి ఐదు నుంచి పదేళ్ల పిల్లలు రెండువైపులా పది కిలోమీటర్లు, 11 నుంచి 15 ఏళ్ల పిల్లలు రెండువైపులా 20 కిలోమీటర్లు నడుచుకొని గొట్టువాడ, కోటవురట్ల పాఠశాలకు వెళ్లివస్తున్నారు. రోగిని, పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణిని ఆస్పత్రికి తీసుకువెళ్లాలంటే ఆదివాసులెన్ని బాధలుపడుతున్నారో చెప్పనలవికాదు.

సాధారణ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తప్ప మిగిలిన రోజుల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఈ గ్రామంలో అడుగుపెట్టిన పాపానపోలేదు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే బాబూరావు, అధికార యంత్రాంగమూ ఈ పూరురాలేదు. వీరొచ్చివుంటే ఆదివాసులు పడుతున్న అవస్థలు



అర్థమైవుండేవేమో. తీరికలేకనో, ఆదివాసులను మనుషులుగా గుర్తించే మనసులేకనోగానీ ఆదివాసుల రిలే దీక్షల శిబిరం వద్దకు ఎమ్మెల్యే బాబూరావు, ఎంపీ డాక్టర్ సత్యవతి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వెళ్లి వారి ఆలకించే ప్రయత్నం చేయలేదు. చిత్తశుద్ధివుండాలేగానీ పరిష్కరించలేని సమస్యలేమీకావివి.

అనకాపల్లి జిల్లాలో అణుకు వంటి ఆదివాసీ గ్రామాలు 320 వరకు వున్నాయి. ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు నియోజకవర్గం వి.మాడుగుల సహా పాయకరావుపేట, నర్సీపట్నం, చోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తొమ్మిది నాన్ షెడ్యూల్ మండలాలున్నాయి. 58 పంచాయతీల్లో 70 శాతం జనాభాకుపైగావున్న 320 నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాల్లో 85 వేల మంది గిరిజనులున్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు కలిగి 50 శాతానికిపైగా గిరిజన జనాభావున్న గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలని చట్టం చెబుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు. ఐదో షెడ్యూల్‌లో చేర్చకపోవడంతో నాన్‌షెడ్యూల్ గిరిజనులు తాగునీరు, విద్య, వైద్యం, రహదారి వంటి కనీస సౌకర్యాలు పొందలేకపోతున్నారు.

ఐదో షెడ్యూల్‌లో చేర్చాలని ఆనాటి రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ దృష్టికి తీసుకెళ్లిన అప్పటి భద్రాచలం సిపిఎం ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు తీసుకున్న చొరవ పాలక పార్టీలు తీసుకుంటే నాన్‌షెడ్యూల్ గిరిజనులకు కొంతైనా మేలు జరిగేది. అధికారంలోకి వస్తే నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదో షెడ్యూల్ జాబితాలో చేర్చుతామని జగన్మోహన్‌రెడ్డి, నర్సీపట్నంలో ప్రత్యేక ఐటిడిఎ ఏర్పాటు చేస్తామని అంతకుముందు రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలుకాలేదు. ఐదో షెడ్యూల్‌లో చేర్చుతామన్న హామీ కార్యరూపం దాల్చాలంటే బలమైన సమరశీల పోరాటాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే నాన్ షెడ్యూల్ గిరిజనులముందున్న ప్రధాన కర్తవ్యం. అప్పుడే ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం.

టిడిపి సైకో పార్టీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : టిడిపి ఒక సైకో పార్టీ అని, ఆ సైకో పార్టీకి మహిళా అధ్యక్షురాలు అనిత అని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి విమర్శించారు. శనివారం ఉదయం మద్దిలపాలెంలోని వైసిపి నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏపిలో అభివృద్ధిని చూసి ఓర్వలేక టిడిపి విమర్శలు చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో జగన్ నేతృత్వాన అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. టిడిపి అంటే తెలుగు దుర్యోధనుల పార్టీ అని ఎద్దేవా చేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్యాణి

మహిళా లోకం తలదించుకునేలా టిడిపి నాయకురాలు అనిత మాట్లాడుతోందని అన్నారు.

షిప్‌యార్డు సమస్యలపై వినతి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఆలిండియా పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ (సిఐటియు) ఆధ్వర్యాన ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో పాల్గొనేందుకు షిప్‌యార్డు నుంచి వెళ్లిన సిఐటియు విశాఖ నేతలు సిపిఎం రాజ్యసభ సభ్యులు ఎలమరం కరీంకు, సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్‌కు షిప్‌యార్డు ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. షిప్‌యార్డుకు వర్క్ ఆర్డర్లు, ఎల్అండ్ఎం సిరీస్ రెగ్యులర్, ఫ్రెష్ ఫైనాన్షియల్ రీస్ట్రక్చర్ (ఎఫ్ఎఫ్ఆర్) అంశాలపై మాట్లాడారు. వినతి పత్రం అందజేసిన వారిలో పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కో - కన్వీనర్ కెఎం.కుమారమంగళం,సిఐటియు షిప్‌యార్డు విభాగం ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రసాద్, అధ్యక్షులు బిఎస్ఎన్.రాజు ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు టెక్నాలజీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గ్రామీణ ప్రాంతాలు కూడా ప్రగతి సాధించేలా స్టార్టప్స్, ఇంక్యుబేషన్ సెంటర్ల విస్తరణకు తగిన కృషి చేస్తున్నామని సిఐఐ యంగ్ ఇండియన్స్ ఛైర్ రాయ్ కొడాలి అన్నారు. విశాఖలోని వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో సిఐఐ యంగ్ ఇండియన్స్, భాగవతుల ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఇంటర్‌ప్రైజింగ్ భారత్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

'తూర్పు'లో 40 వేల ఓట్లు తొలగింపు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : నగర పరిధిలోని తూర్పు నియోజక వర్గంలో 40 వేల ఓట్లను తొలగించారని ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆరోపించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఓట్లు తొలగింపు వ్యవహారంపై జిల్లా కలెక్టర్, రిటర్నింగ్, బూత్ స్థాయి అధికారులపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

తాత్కాలిక వలసల పేరుతో ఓట్లు తొలగించడం దారుణమని అన్నారు. ఒకే ఇంటిలోని తన ఫ్యామిలీ ఓట్లను వేర్వేరు బూత్‌లుగా విడగొట్టారని తెలిపారు. ఓట్ల సర్వేలో వైసిపి నేతలు బిఎల్‌ఒలను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.61/2023

Between:
CANARA BANK
(erstwhile Syndicate Bank)
MVP Colony Branch,
Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff-Bank
And:
Bonu Chinnammalu & Another ...Defendants

SUMMONS

To,
D-1: Smt. Bonu Chinnammalu, W/o. B. Sanyasi Naidu, R/at Flat No.203, Mehata Enclave, Sector-6, MVP Colony, Visakhapatnam.
D-2: Sri Bonu Sanyasi Naidu, S/o. B. Ramulu, R/at Flat No.203, Mehata Enclave, Sector-6, MVP Colony, Visakhapatnam.

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **23-08-2023** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **23-08-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
K. DAKSHINA MURTHY (K.D.M), Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1395/2021

Between :
INDIAN BANK,
Seethammapeta Branch,
Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And:
K. Srinivasa Rao ...Defendant

SUMMONS

To, **The Defendant:**
K. SRINIVASA RAO,
D.No.25-21-17,
Chaganti Vari Veedhi,
I Town, Visakhapatnam-01
and also at C/o. S. SREENU BABU,
D.No.22-73-26/4,
Near Town Hall Road,
Seetaramaswamy Temple Street,
Visakhapatnam-530001.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **04-10-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-10-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court)
G. LAKSHMI RAMBABU,
S. VARALAKSHMI
Advocates,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A. 300/2022 in O.S.303/2007

Between:
Smt.Chilla Venkateswari ...Petitioner / Plaintiff
And:
Neelapu Ramakrishna Reddy and others ...Respondents/Defendants

NOTICE

To,
R-4: Gujju Lakshmi Narayanamma, W/o. Rama Rao, Hindu, aged about 65 years, R/at D.No.44-42-8/8, Srinivasanagar, Visakhapatnam-16
R-6: Maddi Sakunthala, W/o. Apparao, Hindu, aged about 45 years, R/at D.No. 44-36-5/1, Srinivasanagar, 80 feet Road, Next line to Gowri Kalyana Mandapam, Akkayyapalem, Visakhapatnam-16

Please take notice that the above petition I.A.300/2022 in O.S.303/2007 filed by the petitioner/plaintiff against you and the same is stands posted to **29-08-2023** for your notice and appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-08-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.
(By Order of the Hon'ble Court).
K.TIRUMALA PRASAD, Advocate
D.No.49-26-31, Madhuranagar, Visakhapatnam-16.

పంచ గ్రామాల భూ సమస్య పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-సింహాచలం: పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సమైక్య ప్రజా రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యాన సింహాచలం ప్రధాన కూడలి వద్ద బాధితులు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి టీవీ కృష్ణంరాజు మాట్లాడుతూ, గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే పంచ గ్రామాల భూ సమస్యను పరిష్కరిస్తామని వైసిపి నాయకులు హామీ ఇచ్చి, అధికారాన్ని చేపట్టిన తర్వాత ఆ హామీని విస్మరించారని పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు కమిటీలు వేసి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పంచ గ్రామాల భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేకుంటే రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి పంచగ్రామాల ప్రజలు తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. దశాబ్దాల కాలంనాటి ఇళ్ల మరమ్మతులకు గురయ్యాయని, వాటి పనులు చేసుకుంటే దేవస్థానం సిబ్బంది అడ్డుకోవడం తగదని అన్నారు. మరమ్మతు పనులు అడ్డుకోకుండా దేవస్థానం సిబ్బందికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచ గ్రామాల సమస్యపై యథాస్థితి కొనసాగాలని హైకోర్టు ఉత్తర్వులిచ్చినందున ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్న ఇళ్ల స్థలాలపై వారికి మరమ్మతులు, క్రయవిక్రయాలు, నిర్మాణాలకు అనుమతించాలని కోరారు. సింహాచలం దేవస్థానానికి 1996-97లో ఇచ్చిన పట్టాను వెంటనే రద్దు చేయాలని, 1993 సర్వే సెటిల్‌మెంట్ రికార్డు ఆధారంగా భూ హక్కుదారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య వల్ల సుమారు లక్ష మందికిపైగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రెండు పార్లమెంట్ స్థానాలు, ఐదు అసెంబ్లీ స్థానాలు, జివిఎంసిలో 17 కార్పొరేటర్ స్థానాలు ఈ సమస్య పరిధిలో ఉన్నాయని, దీన్ని గుర్తించి ప్రభుత్వం వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. లేకుంటే తీవ్ర ప్రతిఘటన తప్పదని బాధితులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఎన్.గోపాలకృష్ణ, ప్రతాప్, ఈశ్వరరావు, అరుణ్‌కుమార్, కెఆర్‌కె.ప్రసాద్, ఎస్‌రాజు, ఎస్‌వి.రమణ, సిహెచ్.కోటేశ్వరరావు, ప్రకాష్, నారాయణరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న టివి.కృష్ణంరాజు

నేరాలు ఘోరాలు

ఏడాదిన్నర కుమార్తెను చంపిన తల్లి

ప్రజాశక్తి-ఉక్కునగరం : దువ్వాడ మంగళపాలెం జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం హౌసింగ్ కాలనీలో 18 నెలల చిన్నారిని కన్న తల్లే కడతేర్చిన సంఘటన చోటుచేసుకుంది. గాజువాక ప్రియదర్శిని కాలనీకి చెందిన బంగారు స్నేహ (19)కు సాయితో ప్రేమ వివాహం జరిగింది. వీరిద్దరూ విజయవాడలో ఉంటున్నారు. పాప పుట్టిన తర్వాత భర్తకు చెప్పకుండా బంగారు స్నేహ విశాఖపట్నం వచ్చేసింది. ఇక్కడ మలమంచిలి చెందిన బంధువు నిమ్మకాయ రమణతో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ నెల 17వ తేదీన రాత్రి 10:30 గంటల సమయంలో కుమార్తె గీతాశ్రీ ఏడుస్తుందని స్టీల్ గరిటెతో బలంగా కొట్టింది. దీంతో పాప మృతిచెందింది. ఏమి చేయాలో తోచని స్థితిలో పెరట్లో గొయ్యి తీసి పాపని ఖననం చేసింది. శనివారం బంగారు స్నేహ తల్లిదండ్రులు వచ్చి పాప ఏదమ్మా అని అడగ్గా పొంతనలేని సమాధానం చెప్పింది. దీంతో తండ్రి గట్టిగా అడగడంతో జరిగిన విషయం చెప్పింది. స్నేహ తండ్రి స్వామి ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేశారు. పాప మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు.

లారీ ఢీకొని యువతికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -మధురవాడ : జాతీయ రహదారిపై మధురవాడ కూడలిలో శనివారం లారీ ఢీకొని యువతికి తీవ్ర గాయాలయ్యాయి. సిఐ వై.రామకృష్ణ కథనం ప్రకారం... జివిఎంసి 5వ వార్డు పరిధి మారికివలస రాజీవ్ గృహాలకు చెందిన ఎస్.షర్మిల మధురవాడ కూడలి వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో కొమ్మాది నుంచి నగరం వైపు వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యువతికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆమెను ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు తండ్రి సింహాచలం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అర్ధరాత్రి తిరిగితే చర్యలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : అర్ధరాత్రి వేళ బీచ్‌లో, ఏ ఇతర ప్రాంతంలో అకారణంగా తిరిగితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక సిఐ డి రమేష్ యువకులను హెచ్చరించారు. విధుల్లో భాగంగా స్థానిక బీచ్‌లో సిబ్బందితో కలిసి సిఐ నిఘా వేశారు. బర్త్ డే పార్టీలు, ఫొటో షూట్ పేరుతో శుక్ర వారం అర్ధరాత్రి దాటాక సుమారు 2 గంటల సమయంలో కొంతమంది యువకులు తిరగడాన్ని గమనించారు. వారిని పిలిచి మందలించారు. మంచి ప్రవర్తన, క్రమ శిక్షణ కలిగి ఉండాలని యువకులకు సూచించారు. అత్యవసరమైతే తప్ప అర్ధరాత్రి వేళ బయట తిరగరాదని స్పష్టం చేశారు.

విఆర్‌ఎలకు రూ.26 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి -ఆనందపురం : గ్రామ రెవెన్యూ సహాయకుల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి రవ్వ నర్సింగరావు డిమాండ్‌చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రవ్వ నర్సింగరావు మాట్లాడుతూ, కారుణ్య నియామకాలు జరపాలని, డిజైర్ ఉన్న కుటుంబాలలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వీఆర్వో, అటెండర్, కారు డ్రైవర్ పోస్టులను ప్రమోషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బోనిల అప్పలస్వామి, వజ్రి అప్పారావు, అప్పలరాజు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి -పద్మనాభం : ప్రకృతి వ్యవసాయంలో భాగంగా బ్రహ్మాస్త్రం పద్ధతిలో ద్రావణం తయారీపై రైతులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మీన, హేమలత అవగాహన కల్పించారు. మండలంలోని పొట్నూరు గ్రామంలో శనివారం 20 లీటర్ల మందు ద్రావణాన్ని రైతుల సమక్షంలో తయారుచేశారు. 20 లీటర్ల ఆవు మూత్రం, ఐదు రకాల ఆకులు సేకరించి మరిగించారు. ఈ మరిగిన నీటిని 40 రోజులు పాటు నిల్వ ఉంచి ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. రెండున్నర లీటర్లు మందు ద్రావణాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి ఎకరంలో ఉన్న వ్యవసాయంపై పిచికారి చేసుకోవాలని వివరించారు. దీని వల్ల రసం పీల్చే పురుగు, కాయ, కాండంతొలిచే పురుగులను నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎఫ్ఎ సిబ్బంది వనజ, అనురాధ పరిశీలించారు.

గీతంలో జాతీయ మేధోహక్కుల ఉత్సవం

మేధోహక్కుల ఉత్సవంలో పాల్గొన్న ప్రతినిధులు

ప్రజాశక్తి-మధురవాడ : అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం టెక్నాలజీ ఎనేబిలింగ్ సెంటర్ (జీ-టెక్) ఆధ్వర్యాన పూణేలోని సిఎస్ఐఆర్ నేషనల్ కెమికల్ లేబరేటరీ సహకారంతో జాతీయ మేధోహక్కుల ఉత్సవాన్ని శనివారం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలలు, పరిశ్రమల నుంచి 700 మంది హాజరయ్యారు. సిఎస్ఐఆర్ నేషనల్ కెమికల్ లేబరేటరీ మేధో హక్కుల విభాగం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నితిన్ తివారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యాలయాలలోని ప్రయోగశాలలలో జరిగే అధ్యయనాలు వాటి ఫలితాలు పారిశ్రామిక ఉత్పత్తులుగా మారాలన్నారు. పరిశోధన ఫలితాలను విధిగా మేధోహక్కుల కింద నమోదు చేసుకోవాలని సూచించారు. గీతం రీసెర్చి విభాగం డైరెక్టర్ డాక్టర్ రాజా పప్పు మాట్లాడుతూ, గీతం లోని జిటెక్ విభాగం ద్వారా పరిశ్రమలకు, విద్యాలయాలకు మధ్య సంబంధాలను నెలకొల్పే ప్రయత్నం చేస్తున్నామన్నారు. జీ-టెక్ కోఆర్డినేటర్ సోమ్ భట్ కార్యక్రమ ప్రాధాన్యతను తెలియజేశారు.

కృష్ణంరాజుపేటలో పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, సింగనబంద పంచాయతీ కృష్ణంరాజుపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు జెడ్‌పిటిసి సభ్యులు గాడు వెంకటప్పుడు, సర్పంచ్ గాడు వెంకటనారాయణ, ఎంఇఒ అట్టాడ జయప్రద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గొట్టిపల్లి సత్య నారాయణ పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు అందుకున్న విద్యార్థులు

పొట్నూరులో జగనన్న సురక్ష

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం మండలంలోని పొట్నూరులో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న పథకాలు పొందాలంటే, వివిధ రకాల సర్టిఫికెట్లు అవసరమని, వాటిని జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. అనంతవరం గ్రామంలో ఈ కార్యక్రమానికి వైసిపి వారు ఎవరూ హాజరు కాకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.రాంబాబు, జడ్‌పిటిసి సభ్యులు సుంకర గిరిబాబు, వైసిపి మండల అధ్యక్షులు కోరాడ లక్ష్మణ, బి.సన్యాసినాయుడు, అన్నమయ్య పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించిన ముత్తంశెట్టి

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్నను భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దంపతులు శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఎఇఒ భ్రమరాంబ ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

వ్యవసాయానికి ఆరు డ్రోన్లు మంజూరు

ప్రజాశక్తి-ఆనందపురం : వ్యవసాయ పనుల నిమిత్తం ఆనందపురం మండలానికి ఆరు డ్రోన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని వ్యవసాయాధికారి సంధ్యా రత్నప్రభ తెలిపారు. కూలీల కొరతతో రైతులు సకాలంలో ఎరువులు, పురుగు మందులు పొలాల్లో వేసుకోలేని పరిస్థితులు నెలకొనడంతో డ్రోన్లు వినియోగించడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల ఐదుగురు రైతులు కలిసి ముందుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా కస్టమర్ హైరింగ్ సెంటర్ (సీహెచ్‌సీ)ను ఏర్పాటుచేసుకోవాలని తెలిపారు. వారిలో ఐటిఐ లేదా ఇంటర్మీడియట్ చదివిన ఒకరిని పైలెట్‌గా ఎన్నుకుంటే వారికి వ్యవసాయ శాఖ ద్వారా గుంటూరులో 15 రోజులపాటు శిక్షణ అందిస్తారని వివరించారు. అద్దె ప్రాతిపదికన ఇతర రైతులకు డ్రోన్ల సేవలు అందించవచ్చని తెలిపారు. ఈ మేరకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించి, అర్హత గల వారిని శిక్షణకు పంపిస్తామని పేర్కొన్నారు.

ఓటర్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని వినతి

ప్రజాశక్తి -ఆనందపురం : ఓటర్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని బూత్ లెవెల్ అధికారికి జనసేన నాయకులు కుప్పా రామలక్ష్మి, ముడసల శ్రీను వినతిపత్రం అందజేశారు. ఆనందపురం పంచాయతీలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా వారు 94వ బూత్ లెవెల్ అధికారి, స్థానిక వీఆర్వో అప్పలరాజును కలిశారు. మృతి చెందిన ఓటర్లను తొలగించి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ లిస్టులో చేర్చాలని కోరారు.

ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి దినపత్రిక
ఉద్యోగ అవకాశాలు
విశాఖపట్నం కేంద్రంలో మార్కెటింగ్ విభాగాల్లో పని చేయుటకు ఉద్యోగాలు ఉన్నాయి.
ఆసక్తిగలవారు మా కార్యాలయానికి వచ్చి సంప్రదించగలరు.
1. గాజువాక డివిజన్ కో-ఆర్డినేటర్ (మార్కెటింగ్)
2. జాబ్‌వర్క్ ఎగ్జిక్యూటివ్ (ప్రింటింగ్ వర్క్)
☞ మొదటి ఉద్యోగానికి ఇతర పత్రికలలో మార్కెటింగ్‌లో అనుభవం ఉండాలి. టీంని లీడ్ చేసే సామర్థ్యం ఉండాలి
☞ 2వ ఉద్యోగానికి ప్రింటింగ్ వర్క్ ఆర్డర్లు బుక్ చేసే అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు: 9490099125, 9490099133
ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయం : ప్లాట్ నెం.3, 'జి' బ్లాక్, ఇండస్ట్రియల్ పార్క్, వడ్లపూడి, ఆటోనగర్, విశాఖపట్నం-46

విశాఖ గాయనీ గాయకుల సంఘం

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : విశాఖకు చెందిన పలువురు గాయనీగాయకులు, సంగీత సంస్థలు నూతనంగా ఏర్పాటు చేస్తున్న విశాఖ గాయనీగాయకుల సాంస్కృత సంఘం పోస్టర్‌ను ప్రముఖ సంగీత దర్శకులు ఆర్‌పి పట్నాయక్ శనివారం ఆవిష్కరించారు. పౌర గ్రంథాలయంలో నూతన కార్యవర్గ ప్రతినిధుల సమక్షంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విశాఖలో గాయనీగాయకులు, సంగీత సంస్థలు సంయుక్తంగా సంఘం ఏర్పాటుచేసుకోవడం ఐక్యతకు నిదర్శనం అన్నారు. గాయనీగాయకులు నిబద్ధతతో నిత్యం సాధన చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యవర్గ సభ్యులు డి.భూపతిరావు, భయ్యా శ్రీనివాస్, ఎంవిఆర్. నాగేశ్వరరావు, ఫణిస్వామి, సన్ మూర్తి, శశికళ, పట్టం వెంకటేష్, నాంచారయ్య, వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు ఎన్‌డి.పాల్, నరవ ప్రకాశరావు, పౌర గ్రంథాలయం కార్యదర్శి వర్మ, సీనియర్ సభ్యులు డివి.సూర్యారావు, పలు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అనుకూలంగా గ్రంథాలయం : ఆర్‌పి

గ్రంథాలయం చదువుకోవడానికి విద్యార్థులకు ఎంతో అనుకూలంగా ఉందని సంగీత దర్శకులు ఆర్‌పి.పట్నాయక్ అన్నారు. పౌరగ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమానికి వచ్చిన ఆయన లైబ్రరీని పరిశీలించారు. పోటీ పరీక్షలకు చదువుకునే విద్యార్థులకు చక్కటి వాతావరణం ఉందన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-యంత్రాంగం

సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డు పరిధి నక్కవానిపాలెంలో రూ.8లక్షలతో ఇందిరాగాంధీ పార్కు అభివృద్ధికి, రూ.30 లక్షలతో నక్కవానిపాలెంలో యుజిడి డ్రైనేజీ మరమ్మతులు, తాగునీటి పైప్‌లైన్ మరమ్మతులకు వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి సమక్షంలో ఇందిరాగాంధీ పార్కులో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధితోపాటు సంక్షేమం కూడా ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐ శ్రీరామ్మూర్తి, జెసిఎస్ మండల కన్వీనర్ మురళీకృష్ణారెడ్డి, వార్డు పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

47వ వార్డులో

మాధవధార : జివిఎంసి 47వ వార్డు పరిధి అంబేద్కర్ ఎస్టేట్ సురేష్ రామ్‌నగర్, బాపూజీ నగర్, పెద్ద కొత్తూరు, అరుంధతి నగర్, చంద్రగిరి నగర్ ప్రాంతాల్లో రూ.40 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, డ్రైన్లు, మెట్లు తదితర అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యాన పెద్దకొత్తూరులో వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శంకుస్థాపన చేశారు. ముందుగా అక్కడ ఉన్న బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఇ భరణి, ఎఇ అర్చన, వార్డు నాయకులు వసంతల అప్పారావు, ముక్కు రమణ, ఎంవి.రమణ, సురేష్, నరసింగ్, భోగి, రమేష్, అనీల్, చందురెడ్డి, సాయి, జయకుమార్ పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి -భీమునిపట్నం : నేడున్న ప్రత్యేక పరిస్థితుల్లో బోధనలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, ఛాత్రోపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్ పిలుపునిచ్చారు. స్థానిక డైట్‌లో శనివారం ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ అంశంపై డైట్ అధ్యాపకులకు, చాత్రోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డైట్ ప్రిన్సిపల్ సుధాకర్ మాట్లాడుతూ, సాంకేతికతను ఉపయోగించని ఉపాధ్యాయులు వృత్తిలో వెనుకబడిపోతారని తెలిపారు. డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి మాట్లాడుతూ, పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ నిర్వహించడం విద్యా విప్లవానికి నాంది అన్నారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ఈ నెల 24 నుంచి సొంత గ్రామాలు, ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలో పాఠ్య బోధన చేయాల్సి ఉందని చాత్రోపాధ్యాయులకు సూచించారు. ఫ్లాట్ ప్యానెల్‌లో బ్లాక్, వైట్ బోర్డు, పలు రంగుల రాతలు, ఇంటర్నెట్ బ్రౌజింగ్, ఫోన్ ద్వారా స్క్రీన్ కాస్టింగ్, బ్లాక్ బోర్డు వర్క్‌ను నిక్షిప్తం చేయడం, ఫ్లాట్ ప్యానెల్‌తో పెన్ డ్రైవ్, లా స్టాప్ మొదలైనవి అనుసంధానించడం తదితర అంశాలలో శిక్షణ ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి -తగరపువలస : టీమ్ జగనన్న యాప్ ద్వారా వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, మరో వైపు పార్టీ విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యాప్ ఉద్దేశాన్ని శనివారం తెలిపారు. పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులను ఒకే చోట చేర్చేందుకు, అభిప్రాయాలు ఉమ్మడిగా పంచుకునేందుకు యాప్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విలువైన అభిప్రాయాలను నేరుగా సిఎం జగన్మోహన్‌రెడ్డి తో పంచుకునేందుకు కూడా టీమ్ జగనన్న యాప్ ఉపయోగ పడుతుందని తెలిపారు.

రాత పూర్వక హామీ కావాలి

'గంగవరం' చర్చల్లో కార్మికులు

ప్రజాశక్తి -గాజువాక : అదానీ గంగవరం పోర్టు కార్మికుల సమస్యలపై యాజమాన్య ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలపై రాత పూర్వక హామీ కావాలని, లేకుంటే ఉద్యమం కొనసాగుతుందని కార్మిక నేతలు స్పష్టంచేశారు. కనీస వేతనం కోసం గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి 19వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని అదాని గంగవరం పోర్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిజె.రావు శనివారం సందర్శించి కార్మికులతో మాట్లాడారు. సర్క్యూట్ హౌస్‌లో శుక్రవారం జరిగిన చర్చల ప్రకారం చేసిన నిర్ణయాలను యాజమాన్యం అమలుచేస్తుందని, అందరూ షిఫ్టుల ప్రకారం విధులకు హాజరు కావాలని జిజె.రావు కోరారు. కార్మికులందరికీ దసరా నెలకు సంబంధించి రూ.పదివేలు ఇస్తామని, సమ్మె కాలానికి జీతం చెల్లిస్తామని, విధుల నుంచి తొలగించిన ఐదుగురిని తీసుకుంటామని తెలిపారు. వచ్చే ఏడాది ఇంక్రిమెంటులో కొంత మొత్తం కలిపి ఇస్తామని, ఇకపై ఇంక్రిమెంటు సమయంలో కార్మికులతో ముందుగా చర్చిస్తామని చెప్పారు. దీనిపై కార్మికులు స్పందిస్తూ తామంతా చర్చిస్తామని, ఎమ్మెల్యేతో మాట్లాడతామని, తర్వాత యాజమాన్య ప్రతిపాదనలపై రాతపూర్వకంగా హామీ ఇస్తే అప్పుడు ఆలోచిస్తామని స్పష్టం చెప్పారు. కార్మికులు ఎమ్మెల్యే వద్దకు వెళ్లి విషయాన్ని తెలియజేశారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి స్పందిస్తూ అదానీ గంగవరం పోర్టు యాజమాన్యంతో మాట్లాడారు. పోర్టు యాజమాన్య ప్రతినిధులు రాతపూర్వకంగా ఇవ్వడానికి నిరాకరించారు. దీంతో కార్మికులు తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు స్టీల్ జోన్ ప్రధాన కార్యదర్శి కొవిరి అప్పలరాజు, గంగవరం పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నొల్లి తాతారావు, నాయకులు వాసుపిల్లి ఎల్లాజీ, గంటిపల్లి అమ్మోరు, మాదా అప్పారావు, కదిరి సత్యానందం, నల్లి స్వామి, గంటిపిల్లి లక్ష్మయ్య, కొవిరి అమ్మోరు తదితరులు పాల్గొన్నారు.

కవి నూనెల శ్రీనివాసరావు వర్ధంతి

శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 61వ వార్డు పరిధి గొల్లవీధిలో ప్రజా కవి, అభ్యుదయ గేయ రచయిత నూనెల శ్రీనివాసరావు మూడవ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసరావు చిత్రపటానికి సిపిఎం మల్కాపురం జోన్ నాయకులు ఉరికూటి బాబూరావు, ఐద్వా జోన్ కార్యదర్శి ఆర్.విమల పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో బాబూరావు మాట్లాడుతూ, పోర్టులో ఉద్యోగం చేస్తూ సిఐటియులో చేరి కార్మిక సమస్యలపై అనేక పోరాటాలు చేశారని తెలిపారు. మల్కాపురంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల అభివృద్ధికి కృషిచేశారన్నారు. సిపిఎంలో చేరి మల్కాపురం ప్రాంత సమస్యలపై పనిచేశారని తెలిపారు. మల్కాపురంలో అన్ని కుల సంఘాలను ఒక్కటిచేసి కేబుల్ నెట్‌వర్క్ ఏర్పాటుచేసి అతి తక్కువ ధరకు కనక్షన్ వేసి ప్రజల మన్ననలను పొందారన్నారు. ప్రజలు, కార్మికులు సమస్యలపై అనేక పాటలు రాసి చైతన్యపరిచారని తెలిపారు. ప్రభుత్వాల విధానాలు, ప్రజలపై భారాలను ఎండగడుతూ పాటలను రాసి ప్రజానాట్యమండలి ఆధ్వర్యాన మల్కాపురం ప్రాంతంలోని వీధివీధినా ప్రదర్శలు ఇచ్చారని గుర్తుచేశారు. అటువంటి నేతలను కరోనా మహమ్మారి పొట్టనపెట్టుకుందని విచారం వ్యక్తంచేశారు. ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరి మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం శాఖ కార్యదర్శి ఎన్.ఉమ, శ్రీనివాసరావు కుంటుంబ సభ్యులు లలిత, ఆదిలక్ష్మి, చంటి, లావణ్య, భారతి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పుక్కళ్ళ వివాహ వార్షికోత్సవం

కేక్ కట్ చేస్తున్న ధనలక్ష్మి, శంకర్

ప్రజాశక్తి-విశాఖపట్నం : జివిఎంసి 18వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి పుక్కళ్ల ధనలక్ష్మి, పార్టీ నాయకులు శంకర్ వివాహ వార్షికోత్సవాన్ని శనివారం తూర్పు నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, వైసిపి నాయకులు వెంకటరావు సమక్షంలో కేక్ కట్ చేశారు.

పుక్కళ్ళ ధనలక్ష్మి, శంకర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కొత్తవలసలోని మానసిక వికలాంగుల పాఠశాలలో వంద మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ సంస్థ సుభిభవ ఇన్ఫ్రా బిల్డర్స్ డెవలపర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా ఏటా వచ్చే పండగల సందర్భంగా ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, అనాధాశ్రమాల్లో వృద్ధులకు పండ్లు, దుస్తుల పంపిణీ తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మానసిక వికలాంగులకు, 18వ వార్డు ప్రజలకు, విద్యార్థులకు, తమ సంస్థ సిబ్బందికి ఉపయోగపడేలా అనేక కార్యక్రమాలు నిర్వహించడమే కాక ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సంస్థ సిబ్బంది దంపతులిద్దరికీ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ కార్యాలయంలోనూ కేక్ కట్ చేశారు. 18వ వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు రమణమూర్తి, అప్పన్న, చంటి, సతీష్, కాశీ, రాంబాబు, సురేష్, జగదీష్, సుభిభవ ఇన్ఫ్రా బిల్డర్స్ డెవలపర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ జిల్లా వైసిపి అధ్యక్షులుగానూ, విశాఖ డిసిసిబి ఛైర్మన్‌గా నియమితులైన కోలా గురువులును ఆయన స్వగృహంలో పుక్కళ్ల ధనలక్ష్మి, శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఓటు హక్కును బాధ్యతగా నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి-సీతమ్మధార: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున కోరారు. లంకపల్లి బుల్లయ్య కళాశాలలో విద్యార్థులతో స్వీప్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని గుర్తుచేశారు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా ప్రతి ఒక్కరూ సులభంగా ఓటు నమోదు చేసుకోవచ్చని వివరించారు. స్వీప్ కార్యక్రమం ద్వారా కొత్త ఓటర్లను నమోదు చేయుటకు, ఓటర్ కార్డులో మార్పులు చేర్పులు చేయుటకు అవకాశం ఉందని తెలిపారు. 2024 జనవరి1వ తేదీకి 18 సంవత్సరాలు పూర్తయిన వారందరూ ఓటు పొందుటకు అర్హులేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు నమోదు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి, ఎస్సీసీ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఆనందకుమార్, బుల్లయ్య కళాశాల ప్రిన్సిపల్ చక్రవర్తి , విద్యార్థులు పాల్గొన్నారు.

బావిని శుభ్రం చేయాలి

ప్రజాశక్తి-ములగాడ : జివిఎంసి 61వ వార్డు పరిధి మల్కాపురం గొల్ల వీధిలో ఉన్న మంచినీటి బావిని పరిశుభ్రం చేయాలని కార్పొరేటర్ కొణతాల సుధ కోరారు. ఆ బావిని శనివారం నీటి సరఫరా విభాగం ఎఇతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుధ మాట్లాడుతూ, ఈ మంచినీటి బావి నాచు, పురుగులు పట్టి అశుభ్రంగా తయారైందని, పరిశుభ్రం చేయించాలని ఎఇని కోరారు. దీనికి ఎఇ స్పందిస్తూ అతి త్వరలోనే నాచును తొలగించి శుభ్రపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చట్టి నూకరాజు, కమిటీ సభ్యులు చట్టి శివకుమార్, పవన్ కళ్యాణ్, వి.యశ్వంత్, నూనెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 33వ వార్డు అల్లిపురం, కుమ్మరవీధి సచివాలయం పరిధి అంగన్‌వాడీ కేంద్రంలో దక్షిణ నియోజకవర్గ వైసిపి నాయకులు సీతంరాజు సుధాకర్ సహకారంతో వార్డు వైసిపి నాయకులు పచ్చిరపల్లి రాము ఆధ్వర్యాన సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. 115 మంది గర్భిణులకు పసుపు, కుంకుమతో పాటు గాజులు, చీర, స్వీట్స్, పండ్లు, హార్లిక్స్ పాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పివిఎస్.రెడ్డి, పోలవరపు దుర్గాప్రసాద్, బొడ్డేటి పోలారావు, ఆర్.రామలింగేశ్వరరెడ్డి, కె.పైడిరాజురెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పి.శిరీషకుమారి, పి.లావణ్య, నానాజీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం

ప్రజాశక్తి -గోపాలపట్నం : విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని ఎఐసిటిఇ చీఫ్ కో-ఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ సూచించారు. విశాఖ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థుల భవిష్యత్తుపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉద్యోగాలు స్టార్టప్స్, ఇన్నోవేషన్ రీసెర్చ్‌పై అవకాశాలుంటాయన్నారు. టెక్నాలజీకి అనుకూలంగా మెళకువలు నేర్చుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సులకు ప్రాముఖ్యత పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ జి.సత్య నారాయణ, ప్రిన్సిపల్ బి.శ్రీధర్ పట్నాయక్ పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యాన శనివారం స్థానిక సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమిలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి విజయలక్ష్మి మాట్లాడుతూ, న్యాయపరమైన అంశాలపై ప్రాథమికంగానైనా సరే అవగాహన పెంచుకోవాలని సూచించారు. చట్టపరంగా బాలికలకు ఉన్న ప్రత్యేక హక్కులను వివరించారు.

మణిపూర్ ఘటనపై నిరసనల వెల్లువ

మణిపూర్ రాష్ట్రంలో ముగ్గురు మహిళలను వివస్త్రలను చేసి, నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటన నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రం, మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి తీరుపై పలువురు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి, కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఐద్వా ఆధ్వర్యాన నిరసన తెలుపుతున్న మహిళలు

ప్రజాశక్తి- పరవాడ

మణిపూర్ ఘటనను నిరసిస్తూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యాన మండలంలోని వాడ చీపురుపల్లి గ్రామంలో శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం మాట్లాడుతూ ఈ ఘటనకు సంబంధించిన దోషులను కఠినంగా శిక్షించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని, మణిపూర్ ముఖ్యమంత్రి, కేంద్ర హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.ఆదిలక్ష్మి, నూకరత్నం, రత్నకుమారి, గండి లక్ష్మి, గాజులు సత్యవతి, పార్వతి, నూకాలమ్మ పాల్గొన్నారు.

చోడవరం : మణిపూర్‌లో కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, లైంగిక దాడి చేయడాన్ని నిరసిస్తూ స్త్రీ విముక్తి సంఘటన, పిడిఎస్‌ఓ ఆధ్వర్యంలో శనివారం చోడవరంలో ఆంధ్ర బ్యాంకు నుండి కొత్తూరు జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జాతుల మధ్య చిచ్చు రగిలించిన కేంద్ర ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేయడానికి కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఒవివిఎస్.లక్ష్మీ కుమారి, ఐతిరెడ్డి లక్ష్మి, మౌనిక, ఎన్.భాస్కర్, రమేష్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న గిరిజన ఉద్యోగులు, విద్యార్థులు

కొత్తకోట : మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలపై అత్యాచారాలు చేసిన నేరస్తులపై కఠినంగా శిక్షించాలని రావికమతం మండలం కొమిరి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం, మహిళా సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో . 5 షెడ్యూల్ సాధన కమిటి గౌరవ అధ్యక్షులు కె.గోవిందరావు మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బి.నూకర త్నం, కార్యదర్శి సోలంకి లక్ష్మి పాల్గొన్నారు.

చోడవరంలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

నర్సీపట్నంటౌన్ : దళిత, గిరిజనుల ప్రాణ మానాలకు రక్షణ లేకుండా పోయిందని దళిత, గిరిజన, బహుజన, ఆదివాసీల ఐక్యవేదిక నాయకులు ఆందోళన చేపట్టారు. ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎల్ఎస్ఐసి భవనం నుండి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ కాంప్లెక్స్, ఆర్డిఓ కార్యాలయం ముందు మానవహారం నిర్వహించారు. ఆర్డిఓ జయరాంకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ధనార్ధన్, నాయకులు ధర్మరాజు, సింహాచలం, సాయిశంకర్, బాలకృష్ణ, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యమ్ అప్పలరాజు, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు చలపతి, సహదేవుడు, బహుజన సంఘం నాయకుడు బొట్టా నాగరాజు, ఆదివాసీ, గిరిజన సంఘాల నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

రావికమతం మండలం కొమిరి గ్రామంలో కొవ్వొత్తులతో నిరసన తెలుపున్నగిరిజనులు

మాట్లాడుతున్న జగన్నాథరావు

ఖరీఫ్‌కు ఆశాజనకంగా లేని వర్షపాతం

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో ఖరీఫ్ సాగుకు వర్షపాతం ఆశాజనకంగా లేదని, ఆగస్టు 15లోగా తగిన వర్షపాతం నమోదు కాకుంటే వరి నాటు ఆలస్యం జరిగే అవకాశం ఉందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధన సహ సంచాలకులు డాక్టర్ పివికే జగన్నాథ రావు అన్నారు. ఆర్ఏఆర్ఎస్ జూబ్లీ హాల్‌లో శనివారం నిర్వహించిన శిక్షణ సందర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. జిల్లాలో జూన్లో 83 శాతం, జూలైలో 53 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్ రావు మాట్లాడుతూ ధాన్యం సేకరణకు అనువైన రకాలను రైతులకు తెలియజేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు సూచించారు. జిల్లా ఉద్యానవన అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఉద్యానవన పంటల్లో తీసుకోవలసిన చర్యలను తెలియజేయాలన్నారు. వరిలో పాము పొడ తెగులు, ఎరువుల యాజమాన్యం, చెరుకు పంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో ఆత్మ పిడి ఆశా దేవి, ఆర్ఏఆర్ఎస్, కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం కొక్కిరాపల్లి శాస్త్రవేత్తలు ఆదిలక్ష్మి, రమణమూర్తి, రామలక్ష్మి, కుసుమ, శిరీష, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఉమామహేశ్వరరావు వ్యవహరించారు.

పాదయాత్రకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉక్కు కార్మికులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విశాఖలోని జింక్ గేట్ దగ్గర నుండి కూర్మన్నపాలెం గేట్ వద్ద ఉన్న స్టీల్ ప్లాంట్ కార్మికుల దీక్షా శిబిరం వరకు చేపట్టిన పాదయాత్రకు అనకాపల్లి జిల్లా నుంచి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ నిర్మాణం నుండి 7.3 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వరకు కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని చెప్పారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేయాలని చూస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోయిన భాను మూర్తి యాదవ్, మలపురెడ్డి కోటేశ్వరరావు, కాళ్ళ వెంకట సత్యనారాయణ, పడాల కొండల రావు, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత

ప్రజాశక్తి- కె.కోటపాడు

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.హేమంత్ ఆదేశించారు. మండలంలోని చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సీజన్లో ఎక్కువగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరికీ రక్త పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలన్నారు. సబ్ సెంటర్ల వారీగా వైద్యాధికారులు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి సూచనల అందించాలని కోరారు. గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ సేవలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. అనంతరం పీహెచ్సీలో రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫార్మసీ గదిని సందర్శించి మందుల నిల్వలను తనిఖీ చేశారు. అవసరమైన మందులను ముందుగా సిద్ధం చేసుకోవాలని ఫార్మాసిస్టును ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ నిర్మల, వైద్య సిబ్బంది ఉన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ హేమంత్

25న రేబాక పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్ మేళా

ప్రజాశక్తి-చోడవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా అనకాపల్లి జిల్లా రేబాక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 25న సుస్వదీప్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ వరకు చదువుకొని 18 నుండి 40 సంవత్సరాల లోపు వయస్సున్న యువకులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7036363272 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కేరళ మాజీ సిఎం ఉమెన్ చాందీకి నివాళి

ప్రజాశక్తి-కశింకోట : కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కీర్తిశేషులు ఉమెన్ చాందీ సంతాప సభ కాంగ్రెస్ పార్టీ కశింకోట మండల కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఉమెన్ చాందీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు మలపు రెడ్డి కోటేశ్వర రావు, కత్తెర శ్రీధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా పార్టీ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి బోయిన భానుమూర్తి యాదవ్ మాట్లాడుతూ 11 సార్లు ఒకే అసెంబ్లీ నియోజకవర్గం నుండి 53 సంవత్సరాలుగా శాసన సభ్యునిగా కొనసాగారని, కేరళ రాష్ట్రానికి 2 సార్లు ముఖ్యమంత్రిగా విశేష సేవలు అందించారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సేనాపతి రాజు, సూరిశెట్టి ఆదిబాబు, మాడేపు నాయుడు, వాయిబోయిన రాజు, అవాల రామారావు, పీలా జగ్గ అప్పారావు, సుందరపు ఈశ్వరరావు, బి.బాల మురళి పాల్గొన్నారు.

ఉమెన్ చాందీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సినిమా నిబంధనలు, ఐపిఆర్‌పై సెమినార్

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు సెంటర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అండ్ టెక్నాలజీ (సిఐపిఆర్ అండ్ టి) వారి ఆధ్వర్యంలో సినిమా, క్లాజెస్, అండ్ ఐపిఆర్ పేరిట సెమినార్, పోటీలు శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ విఆర్‌కె.కృపాసాగర్, ప్రముఖ సినిమా సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్, వైజాగ్ ఫిల్మ్ సొసైటీ డైరక్టర్, ప్రొఫెసర్ ఎన్ఎడి.పాల్ హాజరయ్యారు. మొదటగా విద్యార్థులకు ఒక చిత్రం ప్రదర్శించి, దానిలోని వందనం న్యాయపరమైన అంశాల మీద పోటీ పరీక్ష నిర్వహించారు. అనంతరం జస్టిన్ కృపాసాగర్ మాట్లాడుతూ నేటి సమాజంలో 'మేధో సంపత్తి హక్కుల (ఐపిఆర్ఎ) యొక్క -ప్రాముఖ్యత, ముఖ్యంగా కాపీ రైట్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. న్యాయవిద్యార్థులు ఈ ఐపిఆర్ విభాగంలో ఎలాంటి ప్రాముఖ్యమైన పాత్రను పోషించవచ్చునో తెలియజేశారు. ఆర్‌పి పట్నాయక్ మాట్లాడుతూ సినిమా రంగంలో ఐపిఆర్ ప్రాముఖ్యత గురించి, ఏ విధంగ కొత్తవారు సినిమా రంగంలో తమ ఐపిఆర్‌ని రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు. ఎన్ఎడి పాల్ మాట్లాడుతూ యువత రానున్న రోజుల్లో ఎలా ప్రసంగిస్తు కీలకపాత్ర పోషించాలో వివరించారు. వర్సిటీ ఉపకులపతి శ్రీసుధ మాట్లాడుతూ సినిమా మాధ్యమ ప్రాముఖ్యత, సినిమా రంగంపై ఐపిఆర్ ప్రభావం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ జోగి నాయుడు, అధ్యాపకులు, విద్యార్థలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జస్టిస్ కృపాసాగర్

నేక్ ద్వారా ఎలక్ట్రీషియన్ కోర్సులో శిక్షణ

ప్రజాశక్తి- అనకాపల్లి

నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ (నేక్) ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ యువతకు ఎలక్ట్రీషియన్ కోర్సులో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం కింద ఉచిత శిక్షణ, ఉపాధి నిమిత్తం నేరుగా దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 10వ తరగతి పాసై 15 నుండి 45 సంవత్సరాలు వయసు కలవారే ఉండాలని కోరారు. 150 గంటల శిక్షణా కాలం ఉంటుందని, 60 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మాకవరపాలెం నేక్ శిక్షణా కేంద్రంలో శిక్షణ ఉంటుందని, స్టేషనరీ ఉచితంగా అందజేస్తామని చెప్పారు. శిక్షణ నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో వుంటుందని, శిక్షణ పూర్తయిన తర్వాత సంబంధిత రంగంలో (ప్రైవేటు సెక్టారులలో) ఉపాధి కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని, ఆశక్తి గల అభ్యర్థులు 7780275922 లేదా 9394885164 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

వేచలంలో భారీ చోరీ

30 తులాల బంగారం, రూ.12.95 లక్షల నగదు అపహరణ

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని వేచలం శివారు అచ్చన్నగారి కల్లాలులో అల్లు గోవింద ఇంటిలో ఈ నెల 15న అర్ధరాత్రి భారీ దొంగతనం జరిగింది. ఈ సంఘటనలో సుమారు 30 తులాల బంగారం, రూ.12,95 లక్షల నగదును అపహరించుకుపోయారు. వారం రోజుల పాటు గోప్యంగా ఉంచిన పోలీసులు శనివారం కేసు వివరాలు వెల్లడించారు. ఎస్ఐ నాగేంద్ర కథనం ప్రకారం.... వేచలం గ్రామానికి చెందిన దుర్గాదేవి భక్తుడు అల్లు గోవింద అవివాహితుడు. సుమారు 20 ఏళ్ల నుంచి ఆయన కార్యాల్లో వంటలు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని వద్ద చాలా మంది సహాయకులుగా పనిచేస్తున్నారు. వంటలు చేయడం ద్వారా వచ్చిన సొమ్ముతో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసి వాటిని పెద్ద దువ్వటిలో చుట్టి కబోర్డులో భద్రపరిచాడు. వంట వృత్తి ద్వారా సంపాదించిన 2.95 లక్షలు నగదుతో పాటు విశాఖకు చెందిన తన సన్నిహితుడు నుంచి అప్పుగా తీసుకొచ్చిన రూ.10 లక్షలు వెరసి రూ.12.95 లక్షల నగదును ఇంటిలో స్టీల్ డబ్బాలో, కబోర్డులో పెట్టాడు. తన వద్ద కొన్నేళ్లపాటు పనిచేసి నెలరోజుల క్రితం మానేసిన వేచలపు వేచలపు నాగేష్‌కి గోవింద ఇంటిలో ఎక్కడెక్కడ నగదు, బంగారం ఉంటుందో బాగా తెలుసు. దీంతో గోవింద ఇంటిలో చోరీకి నాగేష్ పథకం రచించాడు. ఈ నెల 15న గోవింద ఇంటి వద్ద లేని సమయాన్ని గుర్తించి అదే రోజు రాత్రి ఆయన ఇంటి కిటికీ అద్దాన్ని గుణపంతో పగలగొట్టి ఇనుప గ్రిల్స్ తొలగించి ఇంటిలోకి చొరబడ్డాడు. గోవింద ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు అపహరించుకుపోయాడు. ఈ నెల 16న అటుగా వచ్చిన ఒక వ్యక్తి ఇంటి గ్రిల్స్ తొలగించి ఉండటం గమనించి విషయాన్ని గోవింద్‌కు ఫోన్ ద్వారా తెలియజేశాడు. ఆయన వచ్చి ఇంటికొచ్చి చూసి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు. సుమారు 30 తులాల బంగారం, రూ.12.95, లక్షల నగదు అపహరించుకున్నట్లు గుర్తించిన గోవింద ఈ నెల 16న దేవరాపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారణ చేశారు. ఈ దొంగతనం తనే చేసినట్లు వేచలపు నాగేష్ అంగీకరించాడు. నిందితుడు నుంచి రూ.2,22,500 నగదు మాత్రమే రికవరీ చేశామని తెలిపారు. చోరీ సొత్తులో కొనుగోలు చేసిన స్మార్ట్ ఫోన్, దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. చోరీ సొత్తును రాబట్టడానికే కేసును గోప్యంగా ఉంచాల్సి వచ్చిందని ఎస్ఐ చెప్పారు. నిందితుడిని శుక్రవారం చోడవరం కోర్టులో హాజరు పరచగా 14 రోజులు పాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

వ్యవసాయ పరికరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : వాటర్ షెడ్ ప్రోగ్రామ్‌లో భాగంగా రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన నీటి ఇంజన్లు, దుక్కు సెట్లు, పరజాలను మండలంలోని రాజాం గ్రామంలో సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు స్థానిక సర్పంచ్ మరిసా నాని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్టీ లబ్ధిదారులకు 90శాతం సబ్సిడీ, ఓసి, బీసీ లబ్ధిదారులకు 80శాతం రాయితీతో వ్యవసాయం పనిముట్లు అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.శరత్ కుమార్, ఏపీ ఆగ్రో టెక్నీకల్ మండల అధికారి వి.ముత్యాలమ్మ, స్థానిక వీఆర్‌వో వి.ముత్యాలు, సామాజిక కార్యకర్త ఆకుల నాగేశ్వరరావు, ఏపీ ఆగ్రో సిబ్బంది, వీఆర్‌పి ఎల్.శ్రీనివాస్ రావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కోలాటం ప్రదర్శనలను ప్రభుత్వం గుర్తించాలి

ప్రజాశక్తి- అనకాపల్లి : సాంప్రదాయ సామూహిక ఆట కోలాటం ప్రదర్శనలను ప్రభుత్వం గుర్తించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర (ఎన్‌వైకె) రాష్ట్ర సలహా కమిటీ సభ్యుడు కాంగ్రేసుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. ఎన్‌వైకె నిర్వహించిన యువ ఉత్సవ్-2023 'కోలాటం' ప్రదర్శనలో పాల్గొన్న మహిళా సభ్యులకు సర్టిఫికెట్లను శనివారం శ్రీగౌరీ పంచాయతన దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోల, ఆట అనే రెండు పదాల కలయిక 'కోలాటం' అన్నారు. కోలాటం అనేది బృందగానంతో కూడిన లలితమైన బృందనృత్యమని తెలిపారు. ఈ ప్రదర్శలు విజయనగర సామ్రాజ్యం కాలంలో ప్రసిద్ధి చెందాయని చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌వైకె జిల్లా అధికారి జి.మహేశ్వరావు, శ్రీగౌరీ పరమేశ్వరి అమృత వర్షిణి ప్రతినిధులు పెతకంశెట్టి లక్ష్మీనాయుడు, శిక్షకురాలు పెతకంశెట్టి సుజాత, భీశెట్టి భువనేశ్వరి, దాడి మోహిని, కాంగ్రేసుల స్రవంతి, మారిశెట్టి ధనలక్ష్మి, కర్రి రేవతి తదితరులు పాల్గొన్నారు.

అజోళ్ల తయారీపై అవగాహన

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని జి.భీమవరంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వరి పొలంలో అజోళ్ళ వేయడానికి అజోళ్ళ మదర్ పిట్ తయారీపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 14 గ్రామాలకు అజోళ్ళ సీడ్‌ను జిల్లా ఇన్‌ఛార్జ్ శ్యామల చేతులు మీదుగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరి నాటిన రైతులు వరిలో అజోళ్ళ ఒక ఎకరానికి సుమారు 5 నుండి 8 కేజీలు వేయించాలని చెప్పారు. ఈ అజోళ్ళ పొలంలో వేయడం వలన మొక్కకు నత్రజని అందిస్తుందని, పొలంలో కలుపు గడ్డిని అరికడతుందని, ఎరువుగా ఉపయోగ పడుతుందనిచ పేర్కొన్నారు. పశువులకు, కోళ్లకు మేతగా ఉపయోగించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారపురెడ్డి రమణ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామానికి చెందిన కంచిపాటి వరహాల నాయుడు (46) మరణించడంతో వైఎస్సార్ బీమా పథకం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసింది. అందులోని రూ.10వేలు నగదును వరహాల నాయుడు భార్య కంచిపాటి జయలక్ష్మికి శనివారం అందజేశారు. మిగతా రూ.90,000 ఆమె బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు చింతల లక్ష్మీ వెంకటరమణ, గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజేస్తున్న వైస్ ఎంపిపి తదితరులు

'దొంగ ఓట్లను తొలగించడం లేదు'

టిడిపి కార్యకర్తలతో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు నాగజగదీష్

ప్రజాశక్తి-అనకాపల్లి

అధికార వైసిపికి ఎన్నికల అధికారులు బాసటగా ఉంటూ దొంగ ఓట్లను తొలగించలేదని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆరోపించారు. ఈ మేరకు శనివారం టిడిపి బూత్ లెవెల్ కార్యకర్తలతో మాట్లాడారు. అన్ని నియోజకవర్గాలలో క్లస్టర్ కమిటీలు, బూత్ కమిటీలు ఇంటింటి తనిఖీలలో పాల్గొని క్షేత్రస్థాయిలో ఓటర్ జాబితాలో అవకతవకలను గుర్తించాలని సూచించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో సుమారు 17వేల దొంగ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు, వలసలను టిడిపి శ్రేణులు గుర్తించాయని తెలిపారు. అయితే వీటిలో కేవలం 5,600 ఓట్లు మాత్రమే తొలగించారని, ఇంకా 11,400 ఓట్లు సరి చేయవలసి ఉండగా అధికారులు తాత్సారం చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మళ్ల శివన్నారాయణ, కోట్ని రామకృష్ణ, పొలమరశెట్టి మహేశ్వరావు, కొణతాల శ్రీనివాసరావు, నాదముని ఫణీంద్ర, కొణతాల నూకరాజు, ఉప్పు వీరభద్రుడు, పలక వరప్రసాద్, దాసరి ప్రకాష్, అల్లం కళ్యాణ్, కొయ్య నారాయణ పాల్గొన్నారు.

తీడలో 248 దొంగ ఓట్లను తొలగించండి

కశింకోట : కశింకోట మండలం తీడ గ్రామంలో 248 దొంగ ఓట్లను తక్షణమే ఓటర్ జాబితా నుండి తొలగించాలని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ డిమాండ్ చేశారు. తీడ గ్రామంలో బూత్ లెవల్ ఆఫీసర్ చేపట్టిన ఓటరు వెరిఫికేషన్ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పీలా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీడలో ఒకే డోర్ నెంబర్‌పై 40ఓట్లు నమోదు చేయడం అధికారుల వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విధంగా గ్రామంలో సుమారు 248 దొంగ ఓట్లు నమోదైనట్లు చెప్పారు. ఓటమి భయంతోనే మంత్రి గుడివాడ అమర్నాథ్ దొంగ ఓట్లను నమోదు చేస్తున్నారని ఆరోపించారు. దొంగ ఓట్లపై ఫిర్యాదు చేసినా అనకాపల్లి జిల్లా కలెక్టర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల మురళి, చిరికి సన్యాసినాయుడు, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, మెడిశెట్టి సన్యాసి నాయుడు, దుర్గా ప్రసాద్, ఎర్రినాయుడు, కచ్చాళ్ళ సత్తిబాబు, రెడ్డి సూరిబాబు, ద్వారపు రెడ్డి సత్తిబాబు, కరణం గోవింద, మళ్ళ సూర్యారావు, వేగి సాయి, పాల్గొన్నారు.

ఓటర్ల వెరిఫికేషన్ పారదర్శకంగా చేయాలి

దేవరాపల్లి : మండలంలోని కలిగొట్ల గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియను టిడిపి మాడుగుల నియోజకవర్గం ఇన్‌ఛార్జి పివిజి.కుమార్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన బిఎల్‌ఓలతో మాట్లాడుతూ వెరిఫికేషన్ ప్రక్రియ చాలా నిష్పక్షపాతంగా చేయాలని సూచించారు. ఎటువంటి దొంగ ఓట్లు ఉన్నా తీసివేయాలని, అర్హులుంటే వారిని చేర్చాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దొగ్గ దేముడు నాయుడు, లెక్కల మల్లేశ్వరరావు, జూరెడ్డి రాము, కసిరెడ్డి అప్పలనాయుడు, అప్పలరాజు, కామరాజు, దేముడుబాబు, బండారు రామారావు పాల్గొన్నారు.

ఇంటింటి ఓటర్ల పరిశీలనలో టిడిపి

మధురవాడ, పిఎం.పాలెం : జివిఎంసి 5, 6, 7 వార్డుల్లో టిడిపి ఆధ్వర్యాన చేపట్టిన ఇంటింటి ఓటర్ పరిశీలన కార్యక్రమంలో పార్టీ భీమిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు శనివారం మధురవాడలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్లు ఉంటున్న ఇంటి నెంబర్ మీద ఓట్లు ఉన్నాయా లేదా పరిశీలించాలని, దొంగ ఓట్లను తొలగించి, కొత్త ఓటర్లను చేర్పించేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొల్లి లక్ష్మణరావు, నాగోతి వెంకట సత్యనారాయణ, వాండ్రాసి అప్పలరాజు, గరే గురునాథ్, నమ్మి శ్రీను, మామిడి దుర్గరావు, కానూరి అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

పిఎం పాలెం : జివిఎంసి ఆరో వార్డు పరిధి పిఎం పాలెం సమీపంలో ఉన్న ఆర్‌హెచ్ కాలనీలో బిఎల్‌ఒలతో కలిసి టిడిపి నాయకులు ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. 56, 57, 58, 63, 65 ఓటర్ల బూత్ పరిధిలో వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్స్, యూనిట్ ఇన్‌ఛార్జిలు, కెవిఆర్ కేటరింగ్ అధినేత గరే గురునాథ్, రెడ్డి సత్యనారాయణ, పెంటపల్లి బద్వేలు, రాజు, సర్వదేవుత ్య, సుభాని, బలరామూర్తి పాల్గొన్నారు.

లాలం భాస్కరరావుకు నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

లాలం భాస్కరరావు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : తెలుగుదేశం పార్టీకి లాలం భాస్కరరావు చేసిన సేవలు మరువలేనివని టిడిపి నాయకులు దాడి ముసలి నాయుడు, భీమరశెట్టి శ్రీనివాసరావు, పెంటకోట విజయ్ పేర్కొన్నారు. స్థానిక సహకార సంఘం ఫంక్షన్ హాల్‌లో శనివారం లాలం భాస్కరరావు సంతాప సభ జరిగింది. ముందుగా లాలం భాస్కర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మునగపాక మండలంలోని పార్టీ శ్రేణులతో ఆయనకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవని తెలిపారు. మండలంలో పార్టీ కార్యాలయం ఏర్పాటుకు తన సొంత నిధులను లక్ష రూపాయలను అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాడి శివ, డొక్కా నాగభూషణం, ఏపీఎం సత్యనారాయణ, ఆడారి జానకి, అబ్బాయి నాయుడు, ఆడారి లక్ష్మణరావు, వెలగ మురళీ, వెల్లూరు నూక నరసింహారావు, పెంటకోట శ్రీరామ్మూర్తి, కోరుకొండ ప్రసాద్, మాలతి తదితరులు పాల్గొన్నారు.

బిసి, ఇబిసి, బిఎన్‌టిలకు ఉపకార వేతనాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో 9వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బీసీ, ఈబీసీ, సంచార జాతులకు (బిఎన్‌టి) చెందిన విద్యార్థులకు పిఎం యశస్వీ (పిఎంయంగ్ అచీవ్మెంట్ స్కాలర్‌షిప్ అవార్డ్ స్కీమ్ ఫర్ వైబ్రంట్ ఇండియా) ఉపకారవేతనాలు అందించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి కె.రాజేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు https://yet.nta.ac.inలో ఆగస్టు 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.2.50 లక్షల లోపు ఉండాలన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ సెప్టెంబర్ 29న నిర్వహించు ప్రవేశ పరీక్ష మెరిట్ ఆధారంగా ఉపకార వేతనాలకు విద్యార్థులను ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఈ పథకంలో ఎంపికైన 9వ తరగతి విద్యార్థులకు ఏడాదికి రూ.75 వేలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.1.25 లక్షలు వరకు కళాశాల, హాస్టల్ ఫీజులకు విడుదల చేస్తారని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు తమ ఫోన్ నెంబర్, ఆధార్, ఆధార్ కార్డ్‌తో లింకైన బ్యాంక్ పాస్ పుస్తకం, ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలను అప్లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. స్కీమ్ పూర్తి వివరాలు https://socialjustice gov.in/scheme, https://yet.nta.ac.inలలో లభిస్తాయని వివరించారు.

రూ.5 లక్షలతో స్టేషన్ రోడ్డు డివైడర్‌లో మొక్కలు

ప్రజాశక్తి - యలమంచిలి : స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు బ్యూటిఫికేషన్ పనులు మొదలయ్యాయి. రోడ్డు డివైడర్‌లో మోడువారిన మొక్కలు తొలగించి వాటి స్థానే కొత్త మొక్కలు నాటారు. అడపా దడపా కురుస్తున్న వర్షాలకు అవి కాస్త కుదుట పడుతున్నాయి. భోగన్ విలియా మొక్కలతో పాటు వేసిన పొడవాటి మొక్కల మట్టలు ఈదురు గాలులకు, ఆకతాయిల చేతివాటానికి విరిగి వాలిపోతున్నాయి. ఎప్పటికప్పుడు వాటిని సరిచేయకపోతే ఆ మొక్కలు శాశ్వతంగా మోడువారే అవకాశం ఉంది. ఇరువైపులా ఆటోలు, ట్రక్కులు వాటికి తగిలి మొక్కలు దెబ్బతింటున్నాయి. వాటికి రక్షణగా ట్రీ గార్డులు అవమర్చినా పూర్తి సంరక్షణ లేక నేల చూపులు చూస్తున్నాయి. గతంలో రూ.20 లక్షలు ఖర్చు చేసి నిర్మించిన డివైడర్ పనులు సక్రమంగా సంరక్షించే చర్యలు చేపట్టాలని, డివైడర్ల వెంట పశువులు తిరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

డివైడర్‌లో కొత్తగా నాటిన మొక్కలు

ప్రజాశక్తి

7

ఆదివారం 23 జులై 2023

బహుమతులు అందిస్తున్న కామేశ్వరరావు

బహుమతుల పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల:వీరవల్లి అగ్రహారం ఎంపియుపి పాఠశాలలో శనివారం లోక మాన్య గంగాధర్ తిలక్ 167వ జయంతి ఘనంగా నిర్వహించారు. వడ్డాదికి చెందిన అతిధి దేవో భవ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఆరిపాక కామేశ్వరరావు, హెచ్ఎం బొర్రా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

క్రీడా సామగ్రి అందజేత

ప్రజాశక్తి-మాడుగు విజే పురం గ్రామ యువతకు జన సేన నేత రాయపు రెడ్డి కృష్ణ వాలీబాల్ కిట్లు శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో జన సేన నేతలు రామకృష్ణ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు. క్రీడా పరికరాలు పంపిణీ పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

కిట్లు పంపిణీ చేస్తున్న కృష్ణ

పవన్‌పై విమర్శలు తగవు

ప్రజాశక్తి-గొలుగొండ:పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం సీఎం దిగజారుడు తనానికి నిదర్శనం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. శనివారం గొలుగొండలో ఆయన పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. పవన్‌కళ్యాణ్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే దమ్ము ధైర్యం లేకపోవడంతోనే జగన్ ఈ విధంగా మాట్లాడుతున్నారన్నారు. వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారం హైదరాబాద్‌లోని ఎఫ్ఓఎ కంపెనీలో ఎందుకు ఉందని, ఆ కంపెనీ ఎవరిదని ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబల్ల శివ, ప్రసాద్‌బాబు, లింగంపేట ఉప సర్పంచ్ లంక సత్యనారాయణ, ఠాగూర్, కేడీపేట ఉప సర్పంచ్ దుంపలపుడు సహదేవుడు, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిరంజీవి, వాసు, వెంకటేష్ పాల్గొన్నారు.

మొక్కలు ఇస్తున్న అప్పలరాజు

మొక్కల నాటివేత

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మండలంలో ధర్మవరం అగ్రహారంపాథమిక పాఠశాల ఆవరణలో శనివారం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడంతో భవిష్యత్ తరాలవారికి స్వచ్ఛమైన గాలిని అందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కర్రీ శ్రీనుబాబు, మాజీ వార్డ్ మెంబర్ కోసూరు సత్యనారాయణ, ఆర్.ఎం.పి డాక్టర్ నీలం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మండల సమావేశంలో సమస్యలు ఏకరువు

ప్రజాశక్తి- నక్కపల్లి:మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ రత్నం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పెదతీనార్ల ఎంపీటీసీ సభ్యులు మెరుగు నాగేశ్వరరావు మాట్లాడుతూ, గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 128 లో సుమారుగా మూడు ఎకరాల పుంత రోడ్డును ఒక వ్యక్తి ఆక్రమించుకున్నారని, వెంటనే అధికారులు స్పందించి ఆక్రమణ తొలగించాలని కోరారు. వేంపాడు ఎంపీటీసీ సభ్యులు కుంచే మధు మాట్లాడుతూ, వేంపాడు కొత్తూరు గ్రామంలో జల జీవన్ మిషన్ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు తీవ్ర తాగునీటి సమస్యతో అల్లాడుతున్నారని ఆవేదన వెలబుచ్చారు. వేంపాడు గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని

సమాధానం చెబుతున్న అధికారులు

డిమాండ్ చేశారు. గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.శాఖల వారీగా అధికారులు మాట్లాడారు .ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, ఈశ్వరరావు ఏవో సీతారామరాజు, డీటీ నీరజ, ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీ

మాట్లాడుతున్న ధర్మశ్రీ

ప్రజాశక్తి-రావికమతం:కార్యకర్తలు సైనికుల్లా కష్టపడి పని చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్పు, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. మండల కేంద్రం తిరుమల ఫంక్షన్ హాల్‌లో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు అధ్యక్షతన శనివారం రావికమతం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ, 2024లో రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనన్నారు. చోడవరం నియోజకవర్గంలో నాలుగు మండలాలను జగన్మోహన్ రెడ్డి సర్వే చేయించగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. రాష్ట్రం లో ప్రతి జిల్లా, నియోజకవర్గం, మండలం, ప్రతి గ్రామం తాలూకా సర్వే వివరాలు పూర్తిగా ఉన్నాయన్నారు. టి.అర్జాపురం, చినపాచీల, గుమ్మాలపాడు, రావికమతం, మేడివాడ, గంపవానిపాలెం తదితర పంచాయతీలు మినహా మిగిలిన పంచాయతీలన్నింటిలోనూ వైసిపికి పూర్తి మెజారిటీ ఉంటుందని సర్వేలో తేలిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేని పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేప పథకాలు అందించడమే ధ్యేయంగా పెట్టుకొని రాజకీయాలకు, మాతాలకు, కులాలకు అతీతంగా పని చేస్తున్నార్నారు. కార్యకర్తలందరూ పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, ఎంపీపీ పైల రాజు, మండల కన్వీనర్ జగ్గారావు, మాజీ జెడ్పిటిసి ఆసరి వాసు గోవిందరావు, తోటకూరపాలెం మాజీ సర్పంచ్ బాపు నాయుడు, పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాలు అందజేత

ప్రజాశక్తి- ఎస్.రాయవరం:మండలంలో చిన్న గుమ్ములూరు గ్రామం పరిధిలో జగనన్న భూహక్కు -భూరక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం రైతులకు పంచాయితీ కార్యాలయం వద్ద భూ హక్కు పత్రాలు పంపిణీ చేశారు.తహసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ,పాస్ బుక్ లో ఏ విధమైన అభ్యంతరాలు ఉంటే రైతులు తెలియజేయాల తెలిపారు. వాలంటీర్స్ రైతులు అందరికీ సమాచారం ఇచ్చి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల్ రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ జి నారాయణరావు, వీఆర్వో సాంబశివరావు, సర్పంచ్ గాడి అప్పల నరసింహ పాల్గొన్నారు.

హక్కు పత్రాలు ఇస్తున్న అధికారులు

యాప్‌ల మోసాలపై అవగాహన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: ఆన్లైన్ బెట్టింగ్, లివింగ్, ఫ్రెండ్షిప్ వివిధ యాప్స్‌ను తక్షణమే నిషేధించాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేసింది. పట్టణంలో వివిధ కోచింగ్ సెంటర్లలో ఆన్లైన్ మోసాలను అరికట్టాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వియ్యపు రాజు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రాధాకృష్ణ మాట్లాడుతూ, ఆన్లైన్ యాప్స్‌తో యువకులు తీవ్రంగా నష్ట పోతున్నారన్నారు. క్రికెట్, రమ్మి ఇతర ఆటలకు బెట్టింగ్లు పెట్టి ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఫ్రెండ్స్ యాప్‌తో అశ్లీల ఫోటోలు పంపుతూ బ్లాక్మెయిల్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. వీటిపై యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ కుమార్, బాలరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి

మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం మధ్యాహ్న భోజనం పథకం సంఘం నిర్వాహకుల డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కే.ప్రసన్న మాట్లాడుతూ, పాదయాత్ర సమయంలో మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు వేతనాలు పెంచుతానని సిఎం జగన్ అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. నేటికీ నెరవేర్చ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి, యూనిఫారం, గుర్తింపు కార్డులు, గ్యాస్, వంట పాత్రలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు.ప్రమాద బీమా సౌకర్యం కల్పించి, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా బడ్జెట్ లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేదింపుల అరికట్టాలన్నారు. ఈ సమస్యలపై ఈ నెల 31న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిరికి అమ్మాజీ, చిన్న తల్లి, లక్ష్మి, దుర్గ భవాని, నూకరాజు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రసన్న

ఎమ్మెల్యే గణేష్‌కు సత్కారం

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించడంపై ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను పలువురు సత్కరించారు. నాతవరం మండలం నాయకులు అభినందనలు తెలియజేసి భారీ గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నాతవరం పార్టీ నాయకులు సునీల్, పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ, రోడ్డు విస్తరణ చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. యూత్ అధ్యక్షుడు బండారు నాయుడు, నుకరాజు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న నాయకులు

వ్యాపారులతో సమావేశం

నర్సీపట్నం టౌన్: రోడ్డు విస్తరణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న వ్యాపారుల నుంచి తహసిల్దార్ కార్యాలయంలో శనివారం నిరభ్యంతర పత్రాలు, అంగీకార పత్రాలను స్వీకరించారు.వంద అడుగుల మేరకు రోడ్డు విస్తరణకు తమకు అభ్యంతరం లేదని స్వయంగా భవన యాజమానులు పత్రాలు అందజేస్తున్నారని.ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు రెండో రోజుకు చేరుకున్నాయి.

రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి-కోటవురట్ల:అణుకు గ్రామానికి రహదారి, పాఠశాల సౌకర్యం కల్పించాలని చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 16 రోజులకు చేరుకున్నాయి. ప్రభుత్వం దిగి వచ్చి తమ న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు నిరాహార దీక్ష విరమించేది లేదని గిరిజనులు తేల్చి చెప్పారు. తక్షణమే పాఠశాల, రోడ్డు మంజూరు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు శనివారం అందజేశారు. ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు నర్సీపట్నం బ్రాంచ్ సభ్యుల పిల్లలకు 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు,ఎంసెట్ జేఈఈ, ఐఐటిలలో 3,000 కంటే తక్కువ ర్యాంకు సాధించిన వారికి మెరిట్ అవార్డుతో పాటు నగదు బహుమతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు ఉప్పులపాటి పార్వతీదేవి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి, జోనల్ మేనేజర్ పిఎస్ ప్రకాష్, బ్యాంకు మేనేజర్ జి.రవికుమార్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శీరం నరసింహమూర్తి

వైసిపి మండల అధ్యక్షునిగా శీరం నియామకం

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని వైసిపి మరింత వరోపేతం అయ్యే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పార్టీ మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి అన్నారు. పార్టీ మండల శాఖ అధ్యక్షులుగా ఆయనను నియమించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఆయన కొబ్బరి తోటలో పార్టీ కేడర్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు నరసింహ మూర్తిని సన్మానించి, అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పార్టీ మండల శాఖ అధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్యే గొల్ల బాబురావు, తి తి ఇదే చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, మంత్రులు అమర్నాథ్, ముత్యాల నాయుడు, పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రసాద్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే గొల్ల బాబురావును అత్యధిక మెజారిటీతో గెలిపించడమే తన లక్ష్యమని, మరోసారి ఖచ్చితంగా జగన్మోహన్ రెడ్డిని సీఎం అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు ,మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి ,వైసిపి నాయకులు సూరకాసుల గోవింద్, శేషారత్నం ,గొర్ల బాబురావు, పల్లా చిన్నబ్బాయి పాల్గొన్నారు.

సాగు భూములు అప్పగిస్తే ఊరుకోం

ప్రజాశక్తి-రోలుగుంట:జగనన్న రీ సర్వేలో దళితులు, గిరిజనుల సాగు భూములను స్థానికేతరులకు అప్పగిస్తే చూస్తే ఊరుకోమని దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు, దళిత రత్న డాక్టర్ పాల్తేటి పెంటారావు హెచ్చరించారు. శనివారం గిరిజనులు, దళితులు సాగులో ఉన్న

మాట్లాడుతున్న పెంటారావు

భూములను పరిశీలించి రత్నంపేటలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోలుగుంట మండలం రత్నంపేట పంచాయతీ పనసలపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 2, 3, 4, 6, 8, 11లో 24 ఎకరాల్లో దళితులు, గిరిజనులు 50 మంది సాగు చేస్తున్నారన్నారు. సాగులో ఉన్న వారికే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని నిబంధన ఉన్నా రెవిన్యూ అధికారులు, స్థానికేతలతో కుమ్మక్కై దళితులు గిరిజనుల సాగులో ఉన్న భూములను కొంత మందికి అప్పగించారన్నారు. తక్షణమే పట్టాదార్ పాస్ పుస్తకాలు రద్దు చేయాలని, లేకుంపేట జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ బహిరంగ సభలో దళిత సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నెక్కల నాగమణి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.గోవిందరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, దళిత సంఘం నాయకులు కిడారి మల్లేశ్వరరావు, దుర్గారావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్:దళితులను మోసం చేయడంలో ప్రతి ప్రభుత్వం ఒకే మాదిరిగా ఉన్నాయని గత ప్రభుత్వంలో హాస్టళ్లను ఎత్తివేసారని, ప్రస్తుత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు కోత విధించారని దళిత సంఘాల ప్రతినిధులు గళమెత్తారు. శనివారం స్థానిక కష్ణా ప్యాలెస్ లో దళిత ప్రతినిధుల సమావేశం చిట్ల చలపతి, మార్తి అప్పలరాజు, గాతాడ సహదేవుడు, యాదగిరి దాసు, ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఎస్సీలకు సంక్షేమ పథకాల్లో కోత విధించడం అన్యాయమని, సబ్ ప్లాన్ నిధుల మంజూరు, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. దళితులు ఐక్యమవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత కులాల సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పతివాడ రాంబాబు, డాక్ యార్డ్ రిటైర్ సీఐ రాజాన అప్పారావు, రిటైర్డ్ ఎస్‌డబ్ల్యూఓ జల్లూరి ప్రసాదరావు, విశాఖ జిల్లా దళిత నాయకులు గుడాల రాంబాబు, దళిత వాయిస్ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ రాజు(పరవాడ), జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధు, మరువాడ ఈశ్వరరావు, రెల్లి సంఘం నాయకులు పాపారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు పలిమెల కోటి బాబు, మాల మహా నాడు నాయకులు మర్రా గోపి పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిధులను సత్కారాన్ని చేశారు.

ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి

ఎమ్మెల్యే బాబూరావు

ప్రజాశక్తి- నక్కపల్లి:50 పడకల ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శని వారం సాయంత్రం వైద్య విధాన పరిషత్ జిల్లా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, నక్కపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఈశ్వర్ ప్రసాద్ ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అదే విధంగా చూడాలని శ్రావణ్ కుమార్‌కు సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు కొరత లేకుండా చూడాలన్నారు. ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు వైద్యశాఖ ఉన్నతాధికారులకు నివేదిక పంపించాలని సూచించారు. నివేదిక మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

నేనొస్తే షో చేస్తున్నారు

- -ఆదరాబాదరగా స్కూళ్లకు వస్తున్నారు
- -ఉపాధ్యాయులు పని తీరు మార్చుకోవాలి
- -విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్
- -హోం వర్క్ సరిచూడక పోవడంపై ఆగ్రహం

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి -నక్కపల్లి:పాఠశాలలు తనిఖీ చేసేందుకు తాను వచ్చినప్పుడు షో చేయద్దని విద్యా వ్యవస్థలో ప్రవీణ్ ప్రకాష్ మార్క్ కనిపించే విధంగా పని చేసి చూపాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆదేశించారు. మండలంలోని అమలాపురం లో శనివారం జిల్లా కలెక్టర్ రవి సుభాష్‌తో కలిసి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసారు. ముందుగా సెమిస్టర్ -2కు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఆయనే స్వయంగా విద్యార్థుల స్కూల్ బ్యాగ్‌లో పుస్తకాలను పెట్టారు. అనంతరం ఆయన విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. హెూం వర్క్ సక్రమంగా ఉండటంతో హెచ్ఎం నాగేశ్వరరావును అభినందించారు. అదే స్కూల్లో 3,4,5 తరగతి విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థి హెూం వర్క్ తప్పు చేసినప్పటికీ ఒప్పు కింద ఉపాధ్యాయుడు రైట్ కొట్టడంతో గమనించిన ఆయన ఉపాధ్యాయుడు అప్పలనాయుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని ,నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. గురువులు అంకితభావంతో పని చేయడం లేదన్నారు. ఆదరాబాదరగా వచ్చి , తిరిగి ఇంటికి వెళ్లి పోవడానికి టైం చూసుకోవడంతో సరి పోతుందని ఉపాధ్యాయుల పనితీరుపై అసహనం వ్యక్తం చేసారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు నాగేశ్వరరావును నెల రోజులు సస్పెండ్ చేయాలని డిఇఓ వెంకట లక్ష్మమ్మకు ఆదేశించారు.అనంతరం సచివాలయంలో విద్యార్థుల సర్వే యాప్‌కు సంబంధించి నమోదు వివరాలను సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, వాలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. వారి పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజయ్యపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. 7వ తరగతి గదిలో వెలుతురు లేకుండా విద్యార్థులు ఉండడంతో లైట్లు లేవా అని అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనుల్లో భాగంగా వైరింగ్ పనులు పూర్తి చేయక పోవడంతో నాడు నేడు పనులకు సంబంధించిన అధికారులపై మండిపడ్డారు. ఇప్పటివరకు ఎందుకు వైరింగ్ చేయలేదని ప్రశ్నించారు. ఇందుకు సంబంధించి ఏఈ ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే తొలగించాలని ఆదేశించారు. విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. తప్పులు ఉండడంతో ఆ క్లాస్ కు సంబంధించి విద్యార్థుల హెూమ్ వర్క్ పుస్తకాలను అన్నింటిని క్షుణంగా పరిశీలించి, నివేదిక అందజేయాలని డిఈఓకు సూచించారు .విద్యార్థుల నుండి డిఇఓ పుస్తకాలు సేకరించి తీసుకువెళ్లారు.డీఈవో వెంకట లక్ష్మమ్మ ,ఎంఈఓ నరేష్ తో కొంతసేపు ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడారు. పనితీరు మార్చుకోవాలని సూచించారు. కార్పొరేట్ పాఠశాల కన్నా నేడు ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సమకూరుస్తున్నప్పటికీ లోపాల నుండి బయటపడక పోవడం పట్ల అసంతప్తి వ్యక్తం చేశారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎలా అని ప్రశ్నించారు .తను పాఠశాలలు తనిఖీ చేసినప్పుడు మాత్రమే లోపాలన్నీ బయటపడుతున్నాయని ,డీఈవో, ఎంఈఓ తనిఖీలు చేసినప్పుడు లోపాలు ఎందుకు బయటపడటం లేదని ప్రశ్నించారు.భయపడుతూ పని చేయకూడదని, ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వహిస్తూ ,తనను ఆదర్శంగా తీసుకుని పాఠశాలలు నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు .జాబ్ కార్డ్ పక్కగా ఉండే విధంగా చూడాలని ,లోపాలకు చెక్ పెట్టాలని సూచించారు .అనంతరం నక్కపల్లిలో జూనియర్ కళాశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ బుక్స్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్ జెడి జ్యోతి కుమారి, ఆర్‌డిఓ జయరాం, తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈఓపిఆర్డి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పరిశీలిస్తున్న ప్రవీణ్‌ప్రకాష్

పాఠశాలను ఆకస్మిక తనిఖీ

ఎస్.రాయవరం:మండలంలోని రేవుపోలవరం ప్రాథమిక పాఠశాలను విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను పరిశీలించిన ఆయన తప్పుడు సమాధానాలకు కూడా రైట్ మార్కులు వేసిన ఉపాధ్యాయులను నిలదీశారు. విద్యార్థుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే సహించబోనని హెచ్చరించారు.ప్రత్యేక తరగతులపై ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, రీజనల్ జాయింట్ సెక్రటరీ జ్యోతి కుమారి, జిల్లా విద్యాశాఖాధికారిణి వెంకట మహాలక్ష్మమ్మ, సమగ్ర శిక్షణాధికారులు శకుంతల, ఆర్డీవో జయరామ్,తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ కుమార్, ఎంపిడివో రామచంద్ర మూర్తి, ఎంఈవోలు అప్పారావు మూర్తి ఇంజనీరింగ్ ఏఈ, డిఈలు పాల్గొన్నారు.

క్రీడా స్థలాల ప్రయివేటుపరం ఆపండి : సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జివిఎంసి క్రీడా స్థలాలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆట స్థలాలు, మైదానాల ప్రైవేటీకరణకు పూనుకోవడమంటే క్రీడలను, దేశ ప్రతిష్టను ధ్వంసం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. యువతలోని శక్తి సామర్థ్యాలను వెలికితీసి, దేశ ఖ్యాతిని, జాతీయ జెండాను విను వీధుల్లో రెపరెపలాడించడంలో క్రీడలు విశిష్ట పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఆయా ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు నగరపాలక సంస్థలు ప్రజాధనంతో క్రీడామైదానాలు, స్టేడియాలను నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు. తద్వారా వేలాది మంది క్రీడాకారులు తయారయ్యారన్నారు. స్పోర్ట్స్ కోటా ద్వారా పెద్ద ఎత్తున యువతకు పర్మినెంటు ఉద్యోగాలు దక్కాయన్నారు. నేడు అదే క్రీడలను పాలకులు వ్యాపారమయం, రాజకీయమయం చేశారని విమర్శించారు. విశ్వ క్రీడల్లో దేశం అట్టడుగున ఉంటోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దేశ ప్రతిష్ట కన్నా సంపన్నులకు మరింత సంపదను దోచిపెట్టడమే లక్ష్యంగా వుందని అన్నారు. వాల్తేరు రైల్వే తన పరిధిలోని స్టేడియాలను ప్రైవేటుకు లీజుకు ఇచ్చిందన్నారు. విశాఖపట్నం పోర్టు డైమండ్ జూబ్లీ స్టేడియాన్నీ ఇలానే చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పే అండ్ ప్లే విధానం తీసుకు వచ్చిందని, ఈ క్రమంలోనే కొమ్మాదిలోని క్రీడా సముదాయాన్ని, జిల్లా పరిషత్ ఇండోర్ క్రీడా ప్రాంగణాలను ప్రైవేట్‌పరం చేసిందని అన్నారు. జివిఎంసి కూడా వీరితో జత కలిసిందని తెలిపారు. మల్టీ ఇండోర్ స్పోర్ట్స్ ఎరీనాను ప్రైవేట్‌కు కట్టబెట్టిందని, దీని నిర్మాణానికి వినియోగించిన రూ.26 కోట్లు ప్రజలవని, ఎకరా పైచిలుకు భూమి ప్రజలదని, దీనిపై పెత్తనం మాత్రం ప్రైవేటుదని పేర్కొన్నారు. క్రీడా రుసుములు చెల్లించి ఎంతమంది సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లలు, యువత ఆడుకోగలరని, క్రీడల్లో ప్రతిభ చాటగలరని ప్రశ్నించారు. విశాఖ నగరంలోని మురికివాడలు, కొండవాలు ప్రాంతాలుతోపాటు అనేక ఏరియాల్లో క్రీడా మైదానాలు లేక యువత, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. క్రీడలను పట్టించుకోకుంటే మనం మరింత అధమ స్థానానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో క్రీడా స్థలాల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ప్రజలు పాలకుల చర్యలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

స్వాధీనం చేసుకున్న దుంగలు

25 టేకు దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని సాలికమల్లవరం గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 25 టేకు దుంగలను అటవీ శాఖ అధికారులు పట్టుకొని స్వాదీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. వీటి విలువ సుమారుగా రెండు లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఓటర్ల నమోదుపై కలెక్టర్ ఆరా

ప్రజాశక్తి-సీతమ్మధార:

జివిఎంసి 23వ వార్డు పరిధి నక్కవానిపాలెం, 24వ వార్డు పరిధి పాత రేసపువానిపాలెంలో ఇంటింటి ఓటర్ల సర్వే చేపట్టారు. ఈ సర్వేలో విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున పాల్గొని ఇంటి యజమానులతో మాట్లాడారు. 18 సంవత్సరాల వయసు వారు ఎంతమంది ఉన్నారు, ఓటర్ నమోదు చేయించుకున్నారా, లేదా? తదితర ప్రశ్నలు వేశారు. కొత్త ఓటర్లను నమోదు చేసి నివేదిక పంపాలని బిఎల్‌ఓను కలెక్టర్ ఆదేశించారు. శాశ్వతంగా ఒక ఇంటి నుంచి ఇంకొక ఇంటికి మారినప్పుడు కొత్త ఇంటిలో ఓటు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి వెంకటేశ్వర్లు, అర్బన్ తహశీల్దార్ ఆనంద్ కుమార్, ఎలక్షన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బవరం:మండలంలోని ఓటర్ల జాబితా పరిశీలన ప్రారంభమైనట్లు మండల తహశీల్దార్ బి.సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రం సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు గొర్లివానిపాలెం గ్రామంలో శుక్రవారం ఆయన ఓటర్ల జాబితా పరిశీలన ప్రారంభించారు. గొర్లివాని పాలెం పోలింగ్ బూత్ సంఖ్య 32, 35, 39 పరిధిలోని ఓటర్లను ఇంటింటికి వెళ్లి వారి పేర్లు జాబితాలో ఉన్నాయా? లేదా ఆయా బిఎల్‌ఓలతో తనిఖీ చేసి పరిశీలించారు. 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు తమ పేర్లను ఓటర్ల జాబితా చేర్పించుకోవాలని సూచించారు. ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు చెయ్యడానికి, తొలగింపునకు తమ సిబ్బంది వద్ద ఫారం 6, 7, 8 లభిస్తున్నాయని, వాటిని నింపి ఆగస్టు 21 లోగా కొత్త ఓటర్ల పేర్లు చేర్పించుకోవచ్చుని తెలిపారు. కార్యక్రమంలో పలువురు బిఎల్‌ఓలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు పలుకుతున్న అధికారులు

అనుప్ సత్పతికి ఘన వీడ్కోలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేర్ రైల్వే బృందం పూర్వ డివిజనల్ రైల్వే మేనేజర్ అనుప్ సత్పతికి శనివారం భావోద్వేగ వీడ్కోలు పలికింది. ఆయన వాల్తేర్ డివిజన్‌లో అంకితభావం, నిబద్ధత, అభిరుచి నినాదాన్ని విస్తృతం చేసి అన్ని రంగాలలో అత్యుత్తమ శిఖరాలకు డివిజన్‌ను చేర్చినట్టు ఉద్యోగులు పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యాల విభాగంలో వినూత్న ప్రాజెక్టులను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. డివిజన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను కొనియాడారు.